epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

S TV SAMAYAM

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 68 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 21 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




# దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

**న్యాయమైన నియామకాలే దేశ భవిష్యత్తు**

**జాతీయ పీఎస్సీ సదస్సు ముగింపులో ఉపరాష్ట్రపతి పీసీ రాధాకృష్ణన్**

**దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం**



**హైదరాబాద్, డిసెంబర్ 20:** దేశ నిర్మాణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. వికసిత భారత్ఏ2047 లక్ష్య సాధనలో పాలన నాణ్యతతో పాటు సంస్థలను నడిపే వ్యక్తుల నాణ్యతే నిర్ణాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, అర్హత, నిష్పక్షపాతత్వం, నైతిక విలువలతో కూడిన అధికారుల ఎంపిక రాజ్యాంగబద్ధ సంస్థలైన పీఎస్సీల ప్రధాన బాధ్యత అని అన్నారు. మెరిట్ పాటించడమే కాదు, అది స్పష్టంగా కనిపించేలా ఉండాలి అని నొక్కి చెప్పారు. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, అనామక మూల్యాంకనం, పాక్షికత లేని మార్కింగ్ విధానాలు తప్పనిసరని, అవకతవకలపై సున్నా సహనం పాటించాలని సూచించారు.

మిగతా 2 లో

# బెంగాల్లో మహా జంగిల్ రాజ్

## చొరబాటుదారులకు అండగా మమత

## విరుచుకుపడ్డ ప్రధాని మోడీ



తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. 4

## పొగమంచు.. ప్రతికూల వాతావరణం

**మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు** 2

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- అజ్మీర్ దర్గాకు సీఎం ఛాదర్ సమర్పణ

**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి,

మిగతా 2 లో



# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

- కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా



మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని సోనియాగాంధీ తప్పపట్టారు. 2

# కాలుకు కాలు.. చేయికి చేయి తీస్తాం

## రౌడీయిజం చేస్తే..యోగి బాట పడతాం


**రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం**

**ప్రజల కోసం కూటిమిగా కలసి సాగుతున్నాం**

**మా ఉడత బెరిదింపులకు భయపడేది లేదు**

**వైకాపా నేతలకు డిప్యూటీ సీఎం పవన్ ఘాటు హెచ్చరిక**

**పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం**



**కాకినాడ:** వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని

మిగతా 5 లో



# ఇక ప్రజల్లోకి కేసీఆర్!

**నేడు తెలంగాణ భవన్‌కు..**

**బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం**

.. వివరాలు 2లో



# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

**మండిపడ్డ కేంద్రమంత్రి బండి**

.. వివరాలు 3లో

# 2029 నాటికి ప్లాస్టిక్ రహితం



**ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ**

**ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అనకాపల్లి:** 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పని చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమ సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం

మిగతా 5 లో



# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్

3లో



# నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 20:** సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

# రంగంలోకి సజ్జనార్ 'సిట్'

**ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు ● ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**



**హైదరాబాద్, డిసెంబర్ 20:** అక్రమ ట్యాపింగ్ కేసులో దాదాపు 21 నెలల తర్వాత తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే, 9మంది పోలీసు అధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో పనిచేయనున్నది. అయితే, కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు ఈ నెల 26 వరకు సుప్రీంకోర్టు గడువు ఇవ్వడంతో శనివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కొత్త సిట్ సభ్యులతో మొదట సీపీ సజ్జనార్ సమావేశమయ్యారు. మొదట ఎక్కడి నుంచి విచారణకు ప్రారంభించాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఇప్పటికే సిట్ సభ్యుల్లో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న విజయ్ కుమార్ కూడా ఉండటంతో ఆయన వద్ద కేసుకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. ఆయన హయాంలోనే కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ నుంచి సీసీఎస్ ఆఫీసుకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మళ్లీ జూబ్లీహిల్స్ పీఎస్‌కు తీసుకొచ్చారు. విచారణలో భాగంగా సిట్ టీమ్ ప్రభాకర్ రావును ఓ ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి విచారిస్తున్నట్లుగా తెలుస్తోంది. టెలిగ్రాఫ్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించి ఫోన్లు ట్యాప్ చేసేందుకు ఎవరి ఆదేశాల మేరకు ఆర్డర్లు జారీ చేశారనే విషయాలపై కూడా లాగుతున్నట్లుగా సమాచారం. కేసు నమోదైన తర్వాత కీలక ఆధారాలైన హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటా, ఫోన్లు, ల్యాప్‌టాప్, ఐక్లౌడ్ పాస్‌వర్డ్స్ ఏం చేశారు, ఎందుకు ధ్వంసం చేశారని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు.

## కాసిపేట శివారులో పులి సంచారం

**మంచిర్యాల, డిసెంబర్ 20:** మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు.కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

## అజ్మీర్ దర్గాకు ప్రభుత్వ చాదర్

హైదరాబాద్, డిసెంబర్ 20: అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా సీంతో పాటు మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే టెమ్రిస్‌వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చాదర్ సమర్పణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పట్ల గౌరవం, సమానత్వం, సోదరభావాన్ని చాటిందని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.



# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని తెలిపారు. అయితే, గతంలో సోనియాగాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

## పొగమంచు.. ప్రతికూల వాతావరణం

**మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు**

**కోల్‌కతా, డిసెంబర్ 20:** పశ్చిమ్ బెంగాల్ లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు దారి మళ్లించారు . షెడ్యూల్ ప్రకారం, మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి, 11:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవాల్సి ఉండగా.. పొగ మంచు, అననుకూల వాతావరణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొన్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ.3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్-34లోని బరజగులి-కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదారిలోని 17.6 కి.మీ. బరసత్-బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు కోల్‌కతా, సిలిగురి మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లలేకపోయారు.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

మొదటి పేజీ తరువాయి

రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్ఆర్ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్ఆర్ఈజీఏతో మహాత్మాగాంధీ కలన సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏతో ఉపాధి వలసలకు క్లెశం పడిందని,



ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్ఆర్ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

# దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

మొదటి పేజీ తరువాయి

డిజిటల్ పాలన, సామాజిక సమగ్రత, మౌలిక వసతులు, వాతావరణ చర్యలు వంటి జాతీయ ప్రాధాన్యాల అమలుకు నైతికత, నాయకత్వం, భావోద్వేగ మేధస్సు కలిగిన సివిల్ సర్వెంట్లు అవసరమని పేర్కొన్నారు. ప్రతిభా సేతు వంటి కార్యక్రమాల ద్వారా సరైన ప్రతిభను సరైన స్థానాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పాలనకు పునాది వేయడంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తూ, వికసిత, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తాయని ఉపరాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.




**దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం భట్టి**

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు తగిన స్థానం దక్కుతుందని ఆయన అన్నారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ అమలు తప్పనిసరి అని, జాప్యాల వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహిస్తే వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని ప్రశంసిస్తూ, కమిషన్ చైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవిక ఫలితాలు ఇచ్చేలా కమిషన్లు బాధ్యత వహించాలని, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు అందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా సంస్కరణలకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ



అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనువడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసింది. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు. కేసీఆర్ ఆదివారంఅన్ని విషయాలపై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ÷ర్ అయ్యారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి హనీమూన్ ముగిసిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివార తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించ లేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్‌కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు? మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెళ్లారో రామచంద్ర రావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్.. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- సాగునీటి హక్కులపై సమరశంఖం
- బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ
- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు. కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు


- అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌పై కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటు ఓన్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్ లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యాయని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు .కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం**



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సరిగా పనిచేయని 16మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం**

**ప్రతి జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఫోర్స్, కమిటీ సమావేశాలు తప్పనిసరి**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి నెలలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్ బృందాలు ఏర్పాటు చేయాలని, ఈ నెలాఖరులోపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా, సంక్షేమ శాఖలు సమన్వయంతో రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు %-% 7,949 మరణాలు సంభవించాయని పేర్కొంటూ, రాష్ డ్రైవింగ్, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణమన్నారు. విద్యార్థులు, డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, హెల్మెట్, సీటు బెల్ట్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా ఉన్నందున ఎన్ఫోర్స్‌మెంట్ పెంచాలని, గోల్డెన్ అవర్‌లో క్యాష్‌లెస్ చికిత్స, రహవీర్ గుడ్ సమారిటన్ స్కీమ్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. 2025 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలతో నిర్వహించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభినందనలు పొందేలా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

**కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి


**రాధాకృష్ణకు మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం**

**హైదరాబాద్, డిసెంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# బీజేపీలో చేరిన నటి ఆమని

**మోడీ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు వెల్లడి**

**హైదరాబాద్, డిసెంబర్ 20:** టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు.



సంపాదకీయం

# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి!


తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిరద్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల ప్రక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యధికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

# సిరియాపై అమెరికా ప్రతీకార దాడి!

## ఐసిస్ స్థావరాలపై క్షిపణుల వర్షం!

**న్యూయార్క్, డిసెంబర్20:** తమ సైనికులపై దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిజ్ఞకు, సిరియా గగనతలం సాక్ష్యంగా నిలిచింది. తమ బలగాలపై దాడికి పాల్పడిన ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులే లక్ష్యంగా, అమెరికా బలగాలు సిరియాలో భీకర వైమానిక దాడులు జరిపాయి. ఉగ్రవాదుల శిక్షణా శిబిరాలు, ఆయుధ డిపోలను క్షిపణులతో నేలమట్టం చేశాయి. ఈ నెలలో, సిరియాలోని చారిత్రక నగరం పాల్మిరా సమీపంలో, అమెరికన్, సిరియా దళాల సంయుక్త కాన్వాయ్‌పై ఐసిస్ ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై తీవ్రంగా స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రతీకారం తీర్చుకుంటామని శపథం చేశారు. తమ సైనికుల మృతికి బదులుగా, అమెరికా సెంట్రల్ కమాండ్ పక్కా ప్రణాళికతో ఈ ప్రతీకార దాడులను నిర్వహించింది. కొన్ని రోజులుగా, సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదుల కదలికలు, శిక్షణా శిబిరాలపై అమెరికా నిఘా వర్గాలు డేగ కన్నుతో పహారా కాశాయి. పక్కా సమాచారంతో, సరైన సమయం చూసి, ఐసిస్‌కు చెందిన శిక్షణా కేంద్రాలు, ఆయుధ డిపోలు, కమ్యూనికేషన్ కేంద్రాలపై క్షిపణులతో విరుచుకుపడ్డారు.






ఈ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు మరణించారని, వారి కార్యకలాపాలకు కీలకమైన మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ప్రకటించింది. ఈ దాడుల ద్వారా, అమెరికా ప్రపంచానికి, ముఖ్యంగా ఉగ్రవాద సంస్థలకు ఓ గట్టి సందేశాన్ని పంపింది. "ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా, మా సైనికుల ప్రాణాలకు హాని తలపెట్టే ఏ శక్తినీ వదిలిపెట్టబోం. మా పౌరులపై దాడికి పాల్పడిన వారు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా, వెతికి పట్టుకుని శిక్షిస్తాం." అని వైట్‌హౌస్ ప్రకటన చేసింది.

# రాజధాని రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి



**గౌహతి:** అస్సాంలో జరిగిన రైలు ప్రమాదంలో 8 ఏనుగులు మృతిచెందాయి. సాయిరంగ్-న్యూఢిల్లీ మధ్య నడిచే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. అస్సాంలోని హొజాయ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున 2.17 నిమిషాలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు చెప్పారు. దీంతో ఆ మార్గంలో వెళ్తున్న రైళ్లకు అంతరాయం ఏర్పడింది. ఏనుగులను ఢీకొన్న రైలు పట్టాలు తప్పింది. అయిదు బోగీలు డిరేల్ అయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎవరికీ గాయాలు కాలేదు. మిజోరం రాష్ట్రంలో ఐజ్వాల్ సమీపంలో ఉన్న సాయిరంగ్ నుంచి ఢిల్లీలోని ఆనంద్ విహార్ టర్మినల్ వరకు రాజధాని రైలు వెళ్తోంది. గౌహతి పట్టణానికి సుమారు 126 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లు, రైల్వే అధికారులు ఆ ప్రాంతానికి హుటాహుటిన వెళ్లారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. రైలు పట్టాలు తప్పడం వల్ల.. ఏనుగుల శరీర భాగాలు ట్రాక్‌పై చెల్లాచెదురుగా పడినట్లు అధికారులు చెప్పారు. అస్సాం ఎగువ భాగంతో పాటు ఈశాన్యా రాష్ట్రాలకు వెళ్లాల్సిన రైళ్లకు అంతరాయం ఏర్పడింది. డిరేల్ అయిన కోచ్‌ల్లో ఉన్న ప్రయాణికులను ఇతర కంపార్ట్‌మెంట్లకు మార్చారు. అయితే ఎలిఫెంట్ కారిడార్ కాని ప్రాంతంలో ప్రమాదం జరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. రైల్వే ట్రాక్‌పై ఏనుగులు ఉన్నట్లు లోకో పైలెట్ గురించాడు. ఆ వెంటనే అతను ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేశాడు. అయినా కానీ రైలును ఏనుగులు ఢీకొన్నాయి. ఆ ఫలితంగా రైలు పట్టాలు తప్పింది.

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

## అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ

**న్యూయార్క్, డిసెంబర్ 20:** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.






# జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలి : మోదీ

**ఢిల్లీ, డిసెంబర్20:** జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బెంగాల్‌లో ఆయన పర్యటించారు. పశ్చిమ బెంగాల్‌లోని తాహేర్‌పూర్‌కు వెళ్లారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ ల్యాండింగ్ సాధ్యం కాలేదు. కొంతసేపు హెలిప్యాడ్‌పై చక్కర్లు కొట్టి కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకుంది. ప్రధాని విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛటర్జీకి నివాళులర్పించారు. వందేమాతరం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. జీఎస్టీ బెంగాల్‌తో సహా దేశ వ్యాప్తంగా ప్రజలకు గొప్ప ఉపశమనం ఇచ్చిందని, దుర్గాపూజ, ఇతర పండుగల సమయంలో దేశవ్యాప్తంగా ప్రజల చాలా ప్రయోజనం పొందారన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ నుంచి రక్షణ లభిస్తోందని ఆరోపించారు. గంగానది బీహార్ మీదుగా బెంగాల్‌కు ప్రవహిస్తుందని, బీహార్ బెంగాల్‌కు మార్గం చూపిందని పేర్కొన్నారు. బెంగాల్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే టీఎంసీ వ్యతిరేకించవచ్చుని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు. నదియా జిల్లాలోని జాతీయ రహదారి-34లోని బర్జగులి-కృష్ణానగర్ సెక్షన్‌కు చెందిన 66.7 కిలోమీటర్ల పొడవైన 4వరుసల రహదారిని ప్రారంభించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్-బర్జగులి సెక్షన్‌కు చెందిన 17.6 కిలోమీటర్ల పొడవైన నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన చేశారు.

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

మొదటి పేజీ తరువాయి

అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డ్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



# విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం



**అనకాపల్లి :** పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపొందించే కార్యక్రమమని పేర్కొంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్‌ను సీఎం ముందు తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు



మొదటి పేజీ తరువాయి

సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు. జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# అమరజీవి జలధార ఆదర్శప్రాయం

మొదటి పేజీ తరువాయి

సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ కళ్యాణ్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. 'అమరజీవి జలధార' పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంగళగిరిలో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో లోకేశ్ మాట్లాడారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. పరీక్ష పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రజల అర్జీలకు అప్పటికప్పుడే పరిష్కారం


### ప్రజాదర్బార్ సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణ ఆదేశాలు



**అమరావతి :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 79వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్ ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్ ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. వైకాపా హయాంలో ఆ సర్క్యులర్ ను అమలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని మంత్రి దృష్టికి తెచ్చారు. 6 వేలకు పైగా ఓటర్లు కలిగిన అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీని విభజించాలని గ్రామస్థులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులమనే కక్షతో వైకాపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైకాపాకు చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలెంకు చెందిన ఎమ్.శారదాంబ, ఎమ్.సునీత కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# కాలుకు కాలు.. చేయికి చేయి తీస్తాం

మొదటి పేజీ తరువాయి



హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణా రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి అంటూ హెచ్చరించారు. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో అన్యమతం అపచారం

**శ్రీశైలం :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయంలో అన్యమత ప్రార్థనలు, బోధనలు, రీల్స్ చేయడంపై దేవస్థానం కఠిన ఆంక్షలు విధించింది. దేవాలయంలో ఇలాంటివి చేయడం నేరమని.. చట్టరీత్యా చర్యలు తప్పవి దేవస్థానం ఈవో శ్రీనివాస్ రావు హెచ్చరించారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రార్థనలు చేయటం, ప్రచారాలు నిర్వహించటం నిషేధమని తెలిపారు. అన్యమత బోధనలకు సంబంధించిన కరపత్రాలను, పుస్తకాలను పంచటం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించటం చట్టరీత్యా నేరమని అన్నారు. శ్రీశైలం దేవస్థాన అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వీడియోలు తీయడం, డ్రోన్లు ఎగురవేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత రీల్స్‌ను ప్రచారం చేయడం కూడా నిషేధమని స్పష్టం చేశారు. క్షేత్ర పరిధిలో ధూమపానం, మద్యపానం సేవించటం, జూదం ఆడటం, మాంసాహారాలు సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం కూడా చట్ట రీత్యా నేరమే అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ నిబంధనలను ఉల్లంఘించి, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీశైలం ఆలయానికి వచ్చే భక్తులు ఈ నిబంధనలను పాటించి దేవస్థానం వారికి సహకరించాలని ఈవో శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ యువతి శ్రీశైలం దేవాలయం ప్రాంగణంలో రీల్స్ చేయడం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఆలయ నిబంధనలు ఉల్లంఘించారని, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా రీల్స్ చేశారంటూ నెటిజన్లు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందించిన యువతి.. తాను సాంప్రదాయం గానే చీర కట్టుకుని రీల్స్ చేశానని, శ్రీశైలం ఆలయంలో రీల్స్ చేయలేదని చెప్పుకొచ్చింది. తప్పైతే క్షమించండి అంటూ యువతి వీడియోను డిలీట్ చేసింది. ఈ క్రమంలో మరెవ్వరూ కూడా ఇలాంటివి చేయకుండా ఉండాలని ఈవో శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# బంగ్లాలో హిందువులపై నరమేథం

### ఈ ఘటనలపై మౌనం వహించరాదు

### ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన



**విశాఖపట్నం :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేథం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై మౌనం వహించడం దేశానికి, మానవత్వానికి ద్రోహమని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తిస్తున్నాయి.

## రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**భూపాల పల్లి డిసెంబర్20( సమయం న్యూస్)! :** శనివారం ఐడీఓసీ కార్యాలయంలో పోలీస్, రవాణా, ఆర్టీసీ, వైద్య, విద్యా, సంక్షేమ శాఖలు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, మున్సిపల్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన రహదారి భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాలపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు గుర్తించి వాటి నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు చేపట్టాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ మరియు సీటు బెల్ట్ వినియోగాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సూచించారు. పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 10 బ్లాక్ స్పాట్స్ ను పోలీస్, రవాణా, రహదారుల అధికారులు పరిశీలించి ఇంటర్ వెన్షన్స్ తయారు చేయాలని సూచించారు. రహదారులపై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 2026 చేపట్టనున్న రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహణకు శాఖల వారిగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, జాతీయ రహదారుల డీఈ కిరణ్, ఐఆర్డీ డిఆర్ఎం లక్ష్మణ్, అన్ని శాఖలసంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్కు పూర్తిగా నివారించకుంటే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ హెచ్చరించారు.**



**మక్తల్, మున్సిపల్ డిసెంబర్,20(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్గా విధులు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మఖ్తల్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో జరుగుతున్న పరిపాలనా పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, ఆదాయ వసూలు, ప్రజా సమస్యల పరిష్కారం అంశాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ అనే ప్రధాన అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రకటనల పై విధించబడే ఫీజుల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ, మున్సిపల్ మేనేజర్తో పాటు వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామీ ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్..!!



**హైదరాబాద్, డిసెంబర్ 20( సమయం న్యూస్). :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి లతో కలిసి ఎస్ఆర్నగర్ పరిధిలోని బాపూజీ నగర్లో ఉన్న శ్రీ వీరాంజనేయ దేవస్థానంలో అయ్యప్ప స్వామీ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తుల కోసం అన్నదాన (భిక్ష) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సరళతో పాటు బాపూజీ నగర్ బస్తీవాసులు, అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజలు, అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "సమాజంలో ఆధ్యాత్మికత, సేవాభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్నదానం మహాదానం అని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రజలందరూ ఐక్యతతో, శాంతి సౌభ్రాతృత్వాలతో జీవించాలని అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## 22 న జరుగు ప్రజావాణి రద్దు

**సిద్దిపేట డిసెంబర్ 20 ( సమయం న్యూస్).:** ఈనెల 22వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను తాత్కాలికంగా రద్దు చేసినందున జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం సోమవారం కలెక్టరేట్ కు రాకూడదని ఆ తర్వాత సోమవారం నుండి యధాతధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి పట్టణం లోని జెండా రోడ్డు వద్ద
- మహేష్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-20( సమయం న్యూస్).:** యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లచ్చని అన్నారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ. ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ పట్టణంలోని NG కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం

- శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ గారు ప్రారంభించారు
- ఈ సందర్భంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు
- రక్తదాన శిబిరంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి గారు మొట్టమొదట రక్తదానం చేశారు



**నల్గొండ డిసెంబర్20( సమయం న్యూస్). :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందన ఏమన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తం పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారుఈ సందర్భంగా నిర్వాహకులను, రక్తదాతలను కలెక్టర్ అభినందించారుఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ లు బుర్రి శ్రీనివాస్ రెడ్డి,బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ పార్టీ,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలని

**జిల్లా కలెక్టర్ కె.హైమావతి**



**సిద్దిపేట డిసెంబర్ 20( సమయం న్యూస్). :** వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహించడం మరియు అడ్వాన్స్ టెక్నాలజీ పరిశీలన కోసం నాబార్డు వారి ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు జిల్లాలోని జిల్లా సమాఖ్య, మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మొత్తం 25 మందిని మహారాష్ట్ర రాష్ట్రంలోనీ నాసిక్ లో గల సయ్యాద్రి ఫామ్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 3 రోజుల టూరు తో పర్యటించనున్న బృందం వాహనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులకు ఇదొక సువర్ణ అవకాశం అని నాసిక్ లో గల సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ వారు రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎలా విజయం సాధించారో ఈ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా నేర్చుకోవాలని తెలిపారు. ఆర్థికంగా ఎదగడం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎల్డీఎం హరిబాబు, అదనపు డిఆర్డిఓ సుధీర్ బాబు, డిపిఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విపత్తుల నిర్వహణకు ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ను పటిష్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- 22న బూర్గంపాడు లో మాక్ డ్రిల్..



**కొత్తగూడెం డిసెంబర్20( సమయం న్యూస్).:** ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో సమర్ధవంతమైన స్పందనతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు అప్రమత్తత అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 22వ తేదీన విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి విపత్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపత్తుల సమయంలో వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో %జూాజ% కీలక పాత్ర పోషిస్తుందని, ఇందులో జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, ఫైర్, పోలీస్, తదితర విభాగాలు సభ్యులుగా ఉండాలని తెలిపారు. %జూాజ% ద్వారా విపత్కర పరిస్థితుల్లో చేపట్టవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సామాగ్రి, వనరులు, పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విపత్తు పరిస్థితులను ముందుగానే అంచనా వేయగలిగితే నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న అన్ని సమాచార, సాంకేతిక సాధనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వర్షపాతం వివరాలు, ప్రాజెక్టులు మరియు రిజర్వాయర్ల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల ప్రస్తుత పరిస్థితి వంటి అంశాలపై రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. అలాగే జిల్లా మ్యాప్తో పాటు అవసరమైన అన్ని మ్యాపులు సిద్ధంగా ఉంచాలని, వరదలు సంభవించినప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన చర్యలు, పునరావాస కేంద్రాల గుర్తింపు, పునరావాస కేంద్రాల్లో కల్పించవలసిన సదు- పాయాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే ఆరోగ్య, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, మునిసిపల్ సేవలు తదితర విభాగాలకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్లు, హెల్ప్లైన్ వివరాలు ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. లైఫ్ జాకెట్లు, బోట్లు, ఇతర రక్షణ సామాగ్రి అందుబాటులో ఉంచాలని, పోలీస్ విభాగం నుంచి అవసరమైన సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. గోదావరి నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహించినప్పుడు తీసుకోవలసిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, దీనిని ఆచరణలో పరీక్షించేందుకు ఈ నెల 22న బూర్గంపాడులో మాక్ డ్రిల్ నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మాక్ డ్రిల్ సందర్భంగా విపత్తు నిర్వహణ ప్రణాళికల అమలు, శాఖల మధ్య సమన్వయం, స్పందన వేగం, రక్షణ చర్యలు, సహాయక సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకొని వాస్తవ విపత్తుల సమయంలో మరింత సమర్ధవంతంగా పనిచేయవచ్చని తెలిపారు. విపత్తుల నిర్వహణలో ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బందికి తగిన శిక్షణ అందించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మురళీ, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ టి ఓ వెంకటరమణ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహించాలి

● జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్.



నారాయణపేట, డిసెంబర్,20(సమయం న్యూస్) : తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా జిల్లా రైతులను ప్రోత్సహించాలని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు.పీడీ ఆత్మా నారాయణపేట ఆధ్వర్యంలో సమగ్ర పంటల యాజమాన్యం పైన, సమగ్ర ఎరువులు యాజమాన్యం - విస్తరణ పద్ధతుల పైన, ఎరువులు,విత్తనములు - పురుగుమందుల చట్టాల పైన సంబంధిత విషయ నిపుణులతో 2023-24 సంవత్సరంలో 39 మంది విత్తన, 48 మంది పురుగుమందుల డీలర్లకు 48 వారాలపాటు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, కేంద్రీయ మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం మదనాపూర్ శాస్త్రవేత్తలు, హాజరై తర్ఫీదునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం 80 థియరీ క్లాసులతోపాటు 8 క్షేత్ర పర్యటనలు నిర్వహించారు. ప్రతి నాలుగు వారాలకు ఒకసారి ఇంటర్నల్ టెస్టులు, మిడ్ టర్మ్ ఎగ్జామినేషన్ తో పాటు, ఫైనల్ ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ సంస్థ వారు సర్టిఫికెట్స్ జారీ చేయగా, ఇందులో ఒకరు డిస్టింక్షన్,32 మంది మొదటి శ్రేణులు,6 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన డీలర్లకు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జీ కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి డీలరు శిక్షణలో నేర్చుకున్న అంశాలను రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. తక్కువ ఖర్చు తోటి అధిక దిగుబడి, అధిక లాభాలు సాధించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కర్తలు, వ్యవస్థాపకలకు తోడ్పాటును అందిస్తూ మహబూబ్‌నగర్ లో టీజీఐసీ 'ఇన్నోవేషన్ పంచాయత్'



మహబూబ్‌నగర్, - డిసెంబర్ 20, (సమయం న్యూస్) ::రాష్ట్ర అంకుర వ్యవస్థను జిల్లాల్లో ఉన్న ఔత్సాహిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులకు మరింత అందుబాటులోకి తీసుకువెళ్లే పనిలో భాగంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ 20 డిసెంబరు, 2025, శనివారం నాడు మహబూబ్‌నగర్‌లోని ఐటీ టవర్ వేదికగా 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. వనపర్తి, గద్వాల్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల నుండి 250 మందికి పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు మరియు గ్రామీణ ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,లోకల్ బాడీస్, ముఖ్య అతిథిగా విచ్చేయగా%% వారితో పాటు సీఈఓ, మెరాజ్ ఫహీమ్ మరియు వారి బృందం కూడా పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ మరియు చుట్టుపక్కల జిల్లాల నుండి తరలివచ్చిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిధుల సేకరణ ( వ్యాపార విస్తరణ మరియు మార్కెటింగ్ మెళకువలకు సంబంధించి తమకున్న సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు.

ఒక సాధారణ 'వాక్-ఇన్' (%షిబ్రీ-ఐ-అఅ%) ప్లాట్‌ఫామ్‌గా రూపొందించబడిన ఈ వేదికపై, ఆవిష్కర్తలు తమ ప్రోటోటైప్‌లను ప్రదర్శించారు. తెలంగాణ అంకుర వ్యవస్థ నుండి 12 మంది మెంటార్లతో వ్యవసాయ, ఆరోగ్య, లైఫ్‌సైన్స్ రంగాల్లో వారి ఆలోచనలను పరిశీలించి, తగిన సూచనలు మరియు సలహాలను అందించారు. మంచి ఆలోచనలు ఉన్నవారు హైదరాబాద్‌కు దూరంగా ఉన్నామనే కారణంతో వెనుకబడకూడదన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయిలో మార్గదర్శకత్వం అందించడం మరియు ప్రభుత్వ సహకారాన్ని నేరుగా అందించడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మూలకు స్టార్టప్ సంస్కృతిని తీసుకెళ్లాలని % లక్ష్యంగా పెట్టుకుంది. "ప్రోటోటైపింగ్, మార్కెట్ యాక్సెస్ మరియు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులకు... ఇబ్బందులను తొలగించి మీ విజయానికి కావాల్సిన సాంకేతిక మరియు వ్యూహాత్మక సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, %%ు% తెలిపారు. ఇక్కడ ఉన్న వారందరికీ ఇది ఒక గొప్ప అవకాశమని, ఈ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మీకున్న సందేహాలన్నింటినీ అడిగి తెలుసుకుని, తదుపరి కార్యాచరణపై స్పష్టత తెచ్చుకోమని సూచించారు.తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సీఈఓ మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ "ఆవిష్కరణలు కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాదని మహబూబ్‌నగర్‌లో నేడు కనిపిస్తున్న ఉత్సాహం నిరూపిస్తోంది. 'ఇన్నోవేషన్ పంచాయత్' ద్వారా మేము జిల్లాల్లోకి వెళ్లి, మంచి ఆలోచనలు, ఆవిష్కరణలు ఉన్న ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభించేలా చూస్తున్నాం. స్థానిక ఆవిష్కరణలు విజయవంతమైన వ్యాపారాలుగా ఎదగడానికి అవసరమైన శిక్షణ మరియు వనరులను మేము అందిస్తాం."

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం లభించింది. సాంకేతిక సమస్యల పరిష్కారం నుండి వ్యాపారాన్ని ఎలా విస్తరించాలనే అంశాలపై వారు అవగాహన పొందారు. వ్యవసాయ రంగంలో కొత్త పరికరాల నుండి పర్యావరణహిత ఇంధన వనరుల వరకు విభిన్నమైన ఆలోచనలను ఆవిష్కర్తలు ప్రదర్శించారు. తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ గురించితెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ %% కమ్యూనికేషన్స్ విభాగం ద్వారా స్థాపించబడిన ఒక చొరవ. స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద 2017లో రూపొందించబడిన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటిని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో కీలక పాత్రధారులుగా ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు మరియు ఆవిష్కరణ ఉత్ప్రేరకాలుగా ప్రాధాన్యతనిచ్చే సమగ్ర విధానంతో విభిన్నమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థకు మద్దతునిస్తుంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, డిసెంబర్ 20 ( సమయం న్యూస్). : రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, ఇతర అధికారులతో కలిసి నిజామాబాద్ నగర శివార్లలో తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా సమీపంలోని సుఖ్ జిత్ స్టార్చ్ మిల్ వద్ద, బోధన్ రోడ్డు లోని ఎన్.ఎన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల ప్రధాన రహదారులను సందర్శించారు. ఆ ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి పోలీస్, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ముఖ్యంగా బోధన్ రోడ్ ఎన్.ఎన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వద్ద గడిచిన మూడు సంవత్సరాల వ్యవధిలోనే రోడ్డు ప్రమాదాలలో 19 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా ప్రమాదాల తీవ్రతపై కలెక్టర్ ఒకింత ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాద ఘటనలలో అత్యధిక మరణాలు చోటుచేసుకున్న వాటిలో నిజామాబాద్ జిల్లాలోని ఈ ప్రాంతం 20వ స్థానంలో ఉందన్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి, రోడ్డు విస్తరణ పనులు జరిపించాలని ఆర్ అండ్ బీ, పోలీస్ అధికారులను సూచించారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలన్నారు. మానిక్ బండార్ సమీపంలోనే కాకుండా, జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలు నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఎం.వీ.ఐ డి.శ్రీనివాస్, ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్, ఈడాడ్ మేనేజర్ హర్ష తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం ఇక క్యూలు వద్దు..!

● రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన

రాయపోల్,డిసెంబర్ 20రైతులు యూరియా కోసం డీలర్ షాపుల చుట్టూ తిరగాల్సిన రోజులకు ముగింపు పలుకుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్‌పై రాయపోల్ మండల పరిధిలోని చిన్నమాసనపల్లి రైతు వేదికలో గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి నరేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు తమ స్మార్ట్ ఫోన్ నుంచే యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ విధానాన్ని డిసెంబర్ 20 నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, రైతులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు.

ఫోన్‌లోనే యూరియా బుకింగ్...గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న Fertilizer BookingApp ను డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తయిన తర్వాత పట్టాదార్ పాస్‌బుక్ నంబర్ నమోదు చేయాలి. వెంటనే భూమి వివరాలు యాప్‌లో కనిపిస్తాయి.రైతులు సాగు చేస్తున్న పంట, భూమి విస్తీర్ణం (ఎకరాల్లో) నమోదు చేస్తే, అర్హత కలిగిన యూరియా బ్యాగుల సంఖ్య యాప్‌లో చూపిస్తుంది. అవసరమైన బ్యాగుల సంఖ్యను ఎంపిక చేసి, సమీప డీలర్ షాప్‌ను ఎంచుకుంటే బుకింగ్ పూర్తవుతుంది.కౌలు రైతులకూ సమాన అవకాశంపట్టాదార్ పాస్‌బుక్ లేని కౌలు రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. కౌలు రైతు తన మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, కౌలుకు తీసుకున్న భూమి పట్టాదార్ పాస్‌బుక్ నంబర్ నమోదు చేయాలి. పట్టాదారుకు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసిన అనంతరం భూమి అప్రూవల్ లభించి, యూరియా బుకింగ్ చేయవచ్చు.

భూమి మేరకు స్పెల్స్ కేటాయింపు

రైతుల భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా స్పెల్స్ కేటాయిస్తారు.
ఒక ఎకరం లోపు రైతులకు ఒక స్పెల్,
ఐదు ఎకరాల వరకు రెండు స్పెల్స్,
ఇరవై ఎకరాల వరకు మూడు స్పెల్స్,
ఇరవై ఎకరాలకు మించిన వారికి నాలుగు స్పెల్స్ ఇస్తారు. ప్రతి స్పెల్ మధ్య 15 రోజుల వ్యవధి తప్పనిసరిగా ఉంటుంది.

బుకింగ్ ఐడీతోనే యూరియా

యూరియా బుకింగ్ పూర్తయిన వెంటనే రైతుకు బుకింగ్ ఐడీ అందుతుంది. ఈ ఐడీ సాధారణంగా 24 గంటల పాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఆ ఐడీతో డీలర్ షాప్‌కు వెళ్లి యూరియా పొందవచ్చని అధికారులు సూచించారు.

రైతులకు మేలు చేసే విధానం

ప్రస్తుతం ఈ యాప్ ద్వారా యూరియా మాత్రమే అందుబాటులో ఉందని, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు పాత విధానంలోనే కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు ఇతర రైతుల ఫోన్ ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ యాప్ అమలుతో ఎరువుల పంపిణీలో న్యాయం, పారదర్శకత పెరిగి, డీలర్ షాపుల వద్ద రద్దీ తగ్గుతుందని అధికారులు తెలిపారు. రైతులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

# హుస్నేన్ పూర్ పాఠశాలలో పోషక ఆహారోత్సవం

● ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్



కొడంగల్ మండలం, డిసెంబర్,20(సమయం న్యూస్) : బడి అంటే చదవడం.. రాయడం.. మాసికోల్లాసానికి ఆటలు ఆడుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని చెబుతాం. అదే వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం, హుస్నేన్ పూర్ ప్రాథమిక పాఠశాలలో మాత్రం వీటన్నింటితో పాటు మరొకటి కూడా నేర్పిస్తున్నారు. పిల్లలకు ఆర్మీలో మాదిరిగా అన్ని రంగాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగానే వంటలు ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలో ఈ ఏడాది నుండి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పిల్లలతో వంట ఎలా చేయాలో నేర్పిస్తున్నారు. ఒక్కో తరగతి విద్యార్థినులతో రెండు రకాల వంటలను తయారు చేయించారు. విద్యార్థినులు చపాతీలు, ఉగ్గాణి,పాయసం, టొమాటో చట్నీ, పూరీలు,టొమాటో కర్రీ, ఉప్మా ఇలా రకాల పిండి వంటలు చేశారు.చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరీ తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అబ్బురపరిచారు. ప్రైవేటు పాఠశాలల్లో అధికంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే సర్కారు బడిలో నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ మరియు ఉపాధ్యాయురాలు సంధ్య పేర్కొన్నారు. పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 50 మంది బాల,బాలికలున్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా తరగతి వారీగా ఒక్కో విద్యార్థి ఎంతో ఆసక్తి తో పాల్గొన్నారు. సమీపంలోనే వంటలను ప్రదర్శనగా పెట్టారు. ఉపాధ్యాయులు వాటిని రుచి చూసి ప్రశంసలు ఇచ్చారు. ఇంట్లో కనీసం అమ్మకు కూడా సాయం చేయని చేతులు.. తమ పిల్లలు కిచెన్‌లోకి వస్తే చేతులు కందిపోతాయే-ఎమో అని ఆలోచించే తల్లులు.. వీరు చేసిన వంటలు చూసి మురిసిపోవాల్సిందే మరి. వంటింట్లోకైనా వెళ్లని తమకు.. సులభంగా ఎలా తయారు చేయాలో నేర్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై ఇంట్లో అమ్మకు వంట చేయడంలో సహాయపడటానికి ఇది ఎంతో దోహదపడుతుందని సంబరపడిపోతున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు పోషక ఆహారం గురించి వివరించడం జరిగింది. మంచి ఆహారపు అలవాట్లు మనిషి జీవితాన్ని ఏ విధం గా ప్రభావితం చేస్తాయో ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య వివరించారు.ఈ కార్యక్రమంలో,విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కామ వాంఛలు తీర్చుకునేందుకు గాను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం

లైంగిక వేధింపులకు గురైన ఆదివాసీ యువతి.

పంజాగుట్ట డిసెంబర్20 ( సమయం న్యూస్)? : పెళ్లి హామీతో యువతిని మోసం చేసి శారీరకంగా వేధించాడనే ఆరోపణలతో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చిన బాధితురాలు సోమాజిగూడలో నివాసం ఉంటూ ఉద్యోగం చేస్తోంది. అదే ప్రాంతంలో పనిచేస్తున్న ఓ యువకుడితో పరిచయం ఏర్పడగా, ప్రేమ పేరుతో పెళ్లి చేస్తానని నమ్మించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ నమ్మకంతో పలుమార్లు శారీరక సంబంధానికి లోనైనట్లు బాధితురాలు తెలిపింది.తరువాత కాలంలో పంజాగుట్ట ప్రాంతంలో కలిసి ఉన్న సమయంలోనూ అదే ప్రవర్తన కొనసాగించింది, ఇటీవల పెళ్లి విషయమై ప్రశ్నించగా యువకుడు తిరస్కరించడమే కాకుండా దాడికి పాల్పడ్డాడని ఆరోపించింది. మరో మహిళతో సంబంధం ఉన్న విషయం బయటపడటంతో వివాదం చోటుచేసుకున్నట్లు పేర్కొంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.... ప్రస్తుతం యువకుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్న పోలీసులు

# జిల్లా కలెక్టర్ అభినాష్ అభినవ్‌కు అభినందనలు తెలిపిన ఎం పి డి ఓ లు.



నిర్మల్ డిసెంబర్20( సమయం న్యూస్): జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ను అన్ని మండలాల ఎంపీడీవోలు శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అభినందించారు. ఎంపీడీవోలు పుష్పగుచ్ఛాలను అందిస్తూ, శాలువలతో సన్మానించారు. అలాగే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ను కూడా ఎంపీడీవోలు శాలువాతో సన్మానించారు. మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఎంపీడీవోలు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అధికారులకు కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం గొప్పదని, కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని వారు అభిప్రాయపడ్డారు. అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవోలను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఎం పి డి ఓ లు లక్ష్మీకాంత్, గజానన్, నీరజ్ కుమార్, రాధ, అరుణ, రమాకాంత్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన: డీఎస్పీ నల్లపు లింగయ్య



కోస్గి మున్సిపల్(మం)డిసెంబర్,20(సమయం న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిసెంబర్ 24వ తేదీన నారాయణపేట జిల్లా కోస్గి రానున్న నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లను డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు,ఎస్ ఐ బాల్ రాజ్ నరేష్,ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్ లు కలిసి కోస్గి మండల కేంద్రం కొడంగల్ రూట్ లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ వద్ద బందోబస్తు, హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని, పార్కింగ్ స్థలాలు, భద్రతా పరమైన అంశాలు, బ్యారికేడింగ్, బందోబస్తు వంటి ముఖ్యమైన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులతో సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను సంబంధిత విభాగాలకు సూచించారు. ప్రజా ప్రతినిధులు పాల్గొనే సమావేశంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు డిఎస్పీ తెలిపారు.

# పొగమంచుతో జాగ్రత్త, వాహనాలు నెమ్మదిగా నడపండి సురక్షితంగా గమ్యస్థానం చేరండి




● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.ఐపీఎస్

**నారాయణపేట, డిసెంబర్,20(సమయం న్యూస్ :** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారు జామున ప్రయాణాలు చేయద్దని, అత్యవసరమైనచొ వాహనాలను నెమ్మదిగా, సురక్షితంగా నడిపి తమ గమ్యస్థానాలకు చేరాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ సూచించారు. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదు వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే జిల్లా ఎస్పీ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

# మన ఆహారం ..మన ఆరోగ్యం

● మిట్టకోడూరులో 'పోషణ ఆహారోత్సవం'



**పరిగి మండలం, డిసెంబర్,20(సమయం న్యూస్) :** మనం తినే పౌష్టికాహారం పైననే ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ఆరోగ్యకరమైన మంచి జీవితానికి మంచి నాణ్యమైన ఆహారమే ముఖ్యమని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి తెలియజేశారు. శనివారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్టకోడూరులో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశం లో "పోషణ ఆహారోత్సవం" కార్యక్రమంగా నిర్వహించి సమావేశానికి విచ్చేసిన తల్లిదండ్రులతో చర్చ కార్యక్రమం నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్థానికంగా తక్కువ ధరలలో లభించే పాలు, పెరుగు, ఆకుకూరలు, పండ్లు, మరియు చిరుధాన్యాలను విద్యార్థులకు పౌష్టికాహారంగా అందించాలని అప్పుడే వారు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తల్లులు స్వయంగా తయారు చేసిన స్వీట్లు తెచ్చి పంచారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి క్యారెట్ తో చేసిన హల్వాను తీసుకొచ్చి అందరికీ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య , ఎన్ నర్సింలు, రాజు, కవిత, వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే పోచారం



**బాన్సువాడ, డిసెంబర్ 20 (సమయం న్యూస్):** వ్యవసాయ రంగం తర్వాత తాను అత్యధిక ప్రాధాన్యత విద్యారంగ అభివృద్ధికే ఇస్తానని బాన్సువాడ శాసన సభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యే సమాజ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు.తనను రాజకీయంగా ఈ స్థాయికి తీసుకొచ్చినది ఉపాధ్యాయులే అని ఆయన భావోద్వేగంగా గుర్తు చేశారు.

తన వ్యక్తిత్వ నిర్మాణంలో గురువుల పాత్ర అపారమని అన్నారు.విలువలతో కూడిన రాజకీయాన్ని నేర్పినవారు కూడా తన గురువులేనని చెప్పారు.సమాజంలో ఉపాధ్యాయుల బాధ్యత అత్యంత గురుతరమైనదని ఆయన పేర్కొన్నారు.పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన బోధనపై దృష్టి సారిస్తామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు అవసరమైన వనరులు సమకూర్చుతామని హామీ ఇచ్చారు.

ప్రతి పాఠశాలలో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు మెరుగుపరుస్తామని చెప్పారు.విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించే కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకోవాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే ఫలితాలు తప్పక వస్తాయని అన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేలా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.

ప్రతి గ్రామంలో విద్యావాతావరణం మరింత బలపడాలని ఆకాంక్షించారు.పేద విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.విద్యారంగ అభివృద్ధి ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని వ్యాఖ్యానించారు.తన నియోజకవర్గంలో విద్యకు ఎలాంటి లోటు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరై హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల అభివృద్ధికి దాతలు కొంతమంది వచ్చి సహకరించిన అందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

# చర్లపల్లి సెంట్రల్ జైలు!




## మృత్యువు అంచున మళ్లీ పుట్టిన పాత్రికేయం!?

మృత్యువుతో ముఖాముఖి – గాంధీ ఆసుపత్రి ప్రసాదించిన పునర్జన్మ.. జైలు గోడల మధ్య ఒకవైపు కేసులతో మానసిక పోరాటం చేస్తుంటే, మరోవైపు నా గుండె మొరాయించడం మొదలుపెట్టింది. నిరపరాధిని అనే ఆవేదన గుండెపై భారాన్ని పెంచింది. ఆ సమయంలో ఆదిలాబాద్ జైలు అధికారులు సరైన నిర్ణయం తీసుకోకపోయినా, లేదా కాలయాపన చేసినా ఈ ఫిరోజ్ ఖాన్ చరిత్ర నేడు మట్టిలో కలిసిపోయేది. కానీ, చివరి నిమిషంలో రాష్ట్ర రాజధాని లోని గాంధీ ఆసుపత్రికి తరలించడం నా జీవితంలో ఒక గొప్ప మలుపు. జైలు మాన్యువల్ ప్రకారం ఖైదీలకు ప్రాణాపాయ స్థితిలో తక్షణ వైద్యం అందించడం ప్రాథమిక హక్కు. గాంధీ ఆసుపత్రి వైద్యులు అందించిన చికిత్స కేవలం నా ప్రాణాన్ని కాపాడలేదు, నాకు రెండో జన్మను ఇచ్చింది. ఈ అనుభవం నేర్పిన పాఠం ఏమిటంటే.. **మనిషిని బంధించగలరు కానీ, విధిని, నిజాన్ని ఎవరూ ఆపలేరు పూర్తి వివరాలు త్వరలో..**

# సీఎం పర్యటన ఏర్పాట్ల ను పర్యవేక్షించిన కలెక్టర్లు

**కోస్గి మున్సిపల్, డిసెంబర్,20(సమయం న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ నెల 24 న నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన సందర్భంగా శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ పేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24న కోస్గి పట్టణంలోని లక్ష్మి నర్సింహా గార్డెన్స్ లో నిర్వహించే కొడంగల్ నియోజక వర్గంలోనీ 8 మండలాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి విచ్చేయుచున్నారని, సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు కోస్గి పట్టణంలోని లక్ష్మి నరసింహా గార్డెన్స్ లో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈనెల 24 న మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో కోస్గి పట్టణానికి చేరుకుంటారని హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు, ఎమ్మెల్యేలు, విఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, వీఐపీ లతో పాటు అధికారులు, కార్యక్రమానికి వచ్చే సర్పంచులు, వార్డు సభ్యులకు మధ్యాహ్న భోజనం గార్డెన్స్ ఆవరణలోనే ఏర్పాటు చేయాలని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని మొత్తం 8 మండలాలకు సంబంధించిన సర్పంచులు, వార్డు సభ్యులు, వారి కుటుంబ సభ్యులు అంతా కలిపి 3 వేల మంది ఉంటారని అందుకు సంబంధించిన ఫంక్షన్ హాల్ వేదిక ముందు మండలాల వారీగా సర్పంచులకు కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజక వర్గంలోని సర్పంచులు, వార్డు సభ్యులు 24 న మధ్యాహ్నం



12 గంటల లోపు కోస్గి కి చేరుకునే విధంగా ఆయా మండలాల ఎంపీడీవో లు పక్కగా ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ఫంక్షన్ హాల్ ఆవరణలోనే భోజన వసతి ఉంటుందని, 1:30 గంటల లోపు భోజన కార్యక్రమం ముగించి అందరిని అవతలి వైపు మార్గం నుంచి ఫంక్షన్ హాల్ కు చేరుకునేలా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ముఖ్యమంత్రి కోస్గి కి చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఎవరెవరికి ఏ ఏ బాధ్యతలు అప్పగించారో వారు సమన్వయంతో సమర్థవంతంగా వాటిని నిర్వర్తించాలన్నారు. శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులు, బాధ్యతలను నారాయణ పేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ చదివి వినిపించారు. అనంతరం కలెక్టర్లు ఫంక్షన్ హాల్ వేదిక, సీఎం వచ్చే మార్గం, వీ ఐ పీ వాహనాల పార్కింగ్, సర్పంచులు వచ్చే వాహనాల, పార్కింగ్, భోజనం ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు.పోలీసు శాఖ పరంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను, ముఖ్యంగా పటిష్ట భద్రత ఏర్పాట్లను చేస్తామని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.అనంతరం కలెక్టర్లు కడ అభివృద్ధి నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో గంట పాటు సమీక్ష జరిపి నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డిఓ రామ్ చందర్ నాయక్, వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పీ.ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, వికారాబాద్ డిపివో, రెండు జిల్లాలకు చెందిన అన్ని శాఖల జిల్లా అధికారులు, కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆయా మండలాల ఎంపీడీవోలు,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి.**
**రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్.**
**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.**




**నారాయణపేట, మున్సిపల్, డిసెంబర్,20(సమయం న్యూస్)**

రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు–2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా,జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.....గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అధికారులతో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించుటకు ఆయా విద్యా సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు నిర్వహించుటకు ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి మేఘా గాంధీ, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, డిఈఓ గోవిందరాజులు, పీఆర్ ఈఈ హిర్యా నాయక్, ఆర్అండ్ బీ ఈఈ వెంకటరమణ, ఆర్టీసీ డీ ఎం లావణ్య, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిత్య, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పాల్గొన్నారు.

# ఈ నెల 23 న "మీ డబ్బు , మీ హక్కు" పై ప్రత్యేక అవగాహనా సదస్సు

**నారాయణపేట, డిసెంబర్,20(సమయం న్యూస్) :** క్లెయిమ్ చేసుకొని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31 వారుకు స్పెషల్ డ్రైవ్ : కలెక్టర్ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిదిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికకపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను పరిస్కరించేందుకు చేపట్టిన కార్యక్రమ 31వారుకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ సంచిత గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరెన్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ, IRDA, బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23 వ తారీకున (మంగళవారం) నారాయనపేట్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరుకు శిబిరం నిర్వహించనట్లు కలెక్టర్ తెలిపారు. బాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకొని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ httpsudgamrbiorgin-unclaimeddeposits#login ద్వారా పొందవచ్చని , క్లెయిమ్ చేసుకొని ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీవా సంస్తని, సంప్రదించవచ్చని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డ్ డిస్ట్రిక్ట్ మేనేజర్,నారాయనపేట్

# ప్రపంచ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, డిసెంబర్ 20: ( సమయం న్యూస్ ) :** ప్రపంచ స్థాయి పోటీలకు మన విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి శనివారం ఖమ్మం నగరం బల్లేపల్లి లోని ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్లో జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 900 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కు రావడం మన పిల్లల సృజనాత్మకతకు నిదర్శనమని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనల వల్ల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తల్లిదండ్రులు పడిన కష్టాలను చూసి కొంత మంది ఆడపిల్లలు ఆలోచించి వ్యవసాయ పనులను ఒకే యంత్రం చేసేలా తయారు చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విజ్ఞానాన్ని వినియోగిస్తూ చిన్న, చిన్న యంత్రాలను విద్యార్థులు తయారు చేయడం మంచి పరిణామం అని అన్నారు. దేశ మాజీ రాష్ట్రపతి మహనీయులు అబ్దుల్ కలాం చిన్నతనంలో సరిగ్గా ఆహారం లేకపోయినా బాగా చదువుకొని దేశ అత్యున్నత స్థాయికి చేరుకున్నారని, అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు గొప్ప గొప్ప ఆలోచనలు చేయాలని, కలలు కనండి, వాటిని సాకారం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్య లేకపోతే ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఉపయోగం ఉండదని, మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. విద్యా ప్రమాణాలు పెరగడానికి ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు అందించాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యా బోధనలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయాలని మంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో ఎటువంటి అవసరం ఉన్న వెంటనే విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ను సంప్రదించాలని అన్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కార్యక్రమానికి 900 పైగా ఎగ్జిబిట్స్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలో సైంటిఫిక్ టెంపర్ పెంపు కోసం ఇటువంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్స్ ఉపయోగపడ్తాయని అన్నారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మన చదువు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఆలోచించాలని, పాఠశాలలలో చదివిన పరిజ్ఞానం ప్రాక్టికల్ గా ఎక్కడ ఎలా వాడాలి అనే అంశాన్ని విద్యార్థులు లోతుగా ఆలోచించాలని, అప్పుడే చదువు మనకు బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఈవో చైతన్య జైని, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ వృద్ధాశ్రమం మరియు బాలసదనం

**- సీనియర్ సివిల్ జడ్జి**

**-పిల్లలని,వృద్ధులని సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలి - సీనియర్ సివిల్ జడ్జి**



**నారాయణపేట, డిసెంబర్,20(సమయం న్యూస్) :** శనివారం నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం మరియు బాలసదనం హోమ్ నీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్ లో ఉన్నారా హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు చిల్డ్రన్స్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను,దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను,మూవ్మెంట్ రిజిస్టర్స్,ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా,ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. చిల్డ్రన్స్ కి మరియు వృద్ధులకు అరటి పండ్లుని అందజేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక సీషనల్ వ్యాధులు రాకుండా పిల్లలని, వృద్ధులని జాగ్రత్తగా చూసుకోవాలి అలాగే 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమములో కే. లక్ష్మి పతి గౌడ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పాల్గొన్నారు .

# డిసెంబర్ 21న రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కరణ

**ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు:**




**నారాయణపేట, డిసెంబర్,20(సమయం న్యూస్):** గౌరవనీ యులైన తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో డిసెంబర్ 21న ఆదివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడునని న్యాయమూర్తులకు మరియు పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ వార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తెలిపారు.తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్ (జూ), క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, చీ× ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసులగురించి ఆరాదీశారు.తదుపరి చీదీఔ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ ఙూూ వింధ్య నాయక్, మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**

**ఎమ్మెల్యే టిఆర్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర,బీఆర్ఎస్ సర్పంచ్‌లు**



**పరిగి మండలం, డిసెంబర్,20(సమయం న్యూస్) :** వికారా బాద్ ప రిగి ఎమ్మె ల్యే డాక్ట ర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో పరిగి మండలం రావులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గందం మంజుల, వారితో పాటు ఐదుగురు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కుల్కచర్ల మండలం లాల్ సింగ్ తండా సర్పంచ్ శ్రీనివాస్, దోమ మండలం బట్లచందారము సర్పంచ్ నిమ్మల పద్మమ్మ, గండీడ్ మండలం ఆశిరెడ్డి పల్లి గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ సుశీల రామచంద్రయ్య ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పరిగి నియోజకవర్గం రాష్ట్రంలోనే సర్పంచులు అత్యధికంగా గెలిచిన నియోజకవర్గాల్లో 7వ స్థానంలో ఉందని ఎమ్మెల్యే గతెలిపారు.అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని భావించిన స్వతంత్ర అభ్యర్థులు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తరఫున 137 మంది సర్పంచులు గెలుపొందగా, తాజాగా మరో 4 మంది చేరడంతో ఈ సంఖ్య 141కు చేరిందని తెలిపారు.

## విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్ల పరిశీలన.



**నిర్మల్ డిసెంబర్20( సమయం న్యూస్).:** ఈ నెల 22 సోమవారం, జిల్లాలో నిర్వహించబోయే విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను పలువురు అధికారులు పరిశీలించారు. జిఎన్ఆర్ కాలనీలో, ఎక్సర్సైజ్ నిర్వహించే ప్రదేశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం జిఎన్ఆర్ కాలనీతో పాటు, జిల్లా వివిధ ప్రాంతాల్లో కూడా నిర్వహించబడనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు ప్రభాకర్, శివాజీ, సిపిఓ జీవరత్నం, డి వై ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, స్వాతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీ: ఎస్సై వెంకటేశ్వర్లు.

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు**



**నారాయణపేట, మున్సిపల్(మం)డిసెంబర్,20(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రోజు నారాయణపేట బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు సంతోష్, జైపాల్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు.పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బ్రెయిని స్టార్స్ స్కూల్ లో మ్యాథ్స్ ఎక్సపో



**ఖమ్మం ,డిసెంబర్ 20: (సమయం న్యూస్ ) :** స్థానిక సహకా ర నగర్ లో గ ల బ్రెయి నీ స్టార్స్ స్కూల్ లో గణిత ఎక్స్పో ను 53 డివిజన్ కార్పొరేటర్ శ్రీ విద్య శనివారం ప్రారంభించారు. గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా మ్యాథ్స్ ఎక్సపో నిర్వహించటం జరిగిందని కరస్పాండెంట్ జైనుల్ పాషా అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, ప్రతిభ కు ఇటువంటి ఎక్స్పోలు దోహద పడతాయి అని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయి , విద్యార్థులకు చదువుతోపాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన వారిలో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం కార్పొరేటర్ శ్రీవిద్య ను స్కూల్ కరస్పాండెంట్ ,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో స్కూలు ఉపాధ్యాయులు శైలజ, సునీత, నీలిమ, మాధవి, ప్రశాంతి, నాగమణి, నగీన, రజని, ఉజ్మా , విద్యార్థులు ,తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, డిసెంబర్ 20 : ( సమయం న్యూస్ ) :** ప్రతి సోమవా రం కలెక్టరే ట్ సమా వేశ మందిరంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేసియున్నట్లు, ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 22న అనగా రేపటి సోమవారం నుండి ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజలు తమ అర్జీలను సమర్పించి, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**దౌల్తాబాద్‌లో విషాదం.**

**రాయపోల్, ( డిసెంబర్ 20 :** మండల కేంద్రం దౌల్తాబాద్‌లో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌కు గురై ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల కథనం ప్రకారం దౌల్తాబాద్‌కు చెందిన తుమ్మల ఎల్లం (50) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. శనివారం తన పొలంలోని బావి వద్ద బోరు మోటార్ స్టాటర్ పనిచేయకపోవడంతో స్వయంగా రిపేర్ చేసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా జరగడంతో తీవ్రంగా షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.సమాచారం అందుకున్న గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉండగా, కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకాల మరణంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు నింపగా, రైతుల భద్రతపై మరోసారి చర్చకు దారి తీసింది. వ్యవసాయ పనుల్లో అప్రమత్తత అవసరమని పలువురు సూచిస్తున్నారు.

# డిసిసిబి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్



**అదిలాబాద్ డిసెంబర్20( సమయం న్యూస్). :** శనివారం కలెక్టరేట్లో ని తన చాంబర్లో డి సి సి బి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా సహకార శాఖ, బ్యాంకు అధికారులు, సిబ్బంది కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, డిసిసిబి సీఈఓ సూర్యప్రకాష్, డిజిఎంలు వెంకటస్వామి, భీమేందర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఆత్మరామ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నగరంలోని చారిత్రక ప్రదేశాల సందర్శన



**హైదరాబాద్, డిసెంబర్ 20 ( సమయం న్యూస్).:** భార త ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ శనివారం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ప్రముఖ చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం గల ప్రాంతాలను సందర్శించారు. శనివారం మధ్యాహ్నం శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సీఈసీ, ముందుగా గోల్కొండ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. గోల్కొండ కోటకు సంబంధించిన చారిత్రక, శిల్పకళా విశేషాలను పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు సీఈసీకి వివరించారు. అనంతరం సీఈసీ హుస్సేన్‌సాగర్ను సందర్శించి, సరస్సు మధ్యలో ప్రతిష్ఠితంగా నిలిచిన బుద్ధ విగ్రహాన్ని దర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి లోకేశ్ కుమార్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి సత్యవాణితో పాటు ఎన్నికల విభాగానికి చెందిన ఇతర అధికారులు సీఈసీతో ఉన్నారు. సాయంత్రం నగరంలోని ప్రసిద్ధ చార్మినార్ను సీఈసీ సందర్శించనున్నట్లు అధికారులు తెలిపారు.

# బ్యాంకులో నిల్వ ఉన్న డబ్బులు అర్హులు ఇవ్వాలి.

జి సి ఫైజాన్ అహ్మద్.



**నిర్మల్ డిసెంబర్20( సమయం న్యూస్).:** సంవత్సరాలకొద్దీ బ్యాంకుల్లో నిల్వ ఉన్న డబ్బులు అసలైన అర్హులకు చేరేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో , చాలా ఏండ్లుగా బ్యాంకుల్లో ఉపసంహరించబడని నగదు అసలైన లబ్ధిదారులకు అందించేందుకు 'మీ డబ్బు- మీ హక్కు' అన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకుల్లో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు ఎన్నో ఏండ్లుగా ఉపసంహరించుకోకుండా ఉన్నాయని, వాటిని నిజమైన అర్హులకు అందించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ నగదు ఉపసంహరణ అంశంపై ప్రజల్లో అవగాహన కలిగేలా బ్యాంకు అధికారులు ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ఖాతాల్లో ఎంత నగదు ఉపసంహరించకుండా ఉందో గుర్తించి, ఆ ఖాతాలకు ఎవరైతే అర్హులు ఉంటారో వారికి ఆ ఉపసంహరించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. డిఈఎఫ్ ఖాతాల నగదు మొత్తం లబ్ధిదారులు ఉపసంహరించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పలువురి అర్హులకు ఈ కార్యక్రమంలో భాగంగా నగదు ఉపసంహరణకు సంబంధించి పత్రాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బిఐ ఎల్డిఓ- ఏజీఎం రాములు, టీజీబీ ప్రాంతీయ మేనేజరు నవీన్, ఎస్ఎల్ బిసి ఏజీఎం. డిసి చారి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల రుణాల పై రికవరీ వంద కు వంద శాతం సాధించాలి.

- జిల్లా కలెక్టర్ కే హైమావతి.



**సిద్దిపేట డిసెంబర్20( సమయం న్యూస్).:** శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పైన, డిపిఎం, ఏపిఎం, సిసి ఇతరత్ర అధికారులందరితో సెర్ప్ కార్యకలాపాలపైనా జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళ సంఘాలు బలోపేతం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో శ్రీనిధి రుణాల రికవరీ పై ఏపీఎంలు, సీసీలు ఉదాసీనత వైఖరిని విడనాడి రికవరీపై ప్రధానంగా దృష్టి సారించి బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100% చేయాలని, జిల్లాలో శ్రీనిధి రుణాల రికవరీలో అలసత్వం చేయకుండా నెలాఖరులోగా రికవరీ పూర్తి చేయాలని ఆదేశించారు. సెర్ప్ కార్యకలాపాలలో జిల్లాను మొదటి వరసలో నిలిపేందుకు అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, అదనపు డిఆర్డిఓ సుధీర్, శ్రీనిధి రీజనల్ మేనేజర్ మోహన్ రెడ్డి, డిపిఎం లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం డిసెంబర్20( సమయం న్యూస్). :** జి ల్లా పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసే బాధ్యతను సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు స్వీకరించి, యువతలో చైతన్యం కలిగించే విధంగా భాగస్వాములుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పర్యాటక రంగ అభివృద్ధి, ముక్కోటి సందర్భంగా నిర్వహించనున్న ఏరు రివర్ ఫెస్టివల్ను విజయవంతం చేయడానికి చేపట్టవలసిన చర్యలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతి సమ్మేళనంగా ఉన్న జిల్లాగా గుర్తింపు పొందిందని అన్నారు. జిల్లాలోని పగిడేరు వేడి నీళ్లు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, కనిగిరి గుట్టలు, కిన్నెరసాని అడవీ ప్రాంతాలు వంటి అనేక విశిష్టమైన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పర్యాటక పటంలో స్థిరపరచడానికి విస్తృత స్థాయి ప్రచారం అత్యవసరమని అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకుల రాక పెరిగితే హోటళ్లు, రవాణా, హస్తకళలు, స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను ఎకో టూరిజం హబ్ లుగా అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతోందని వివరించారు. పర్యాటక రంగంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను వీడియోలు, ఫోటోలు, కథనాల రూపంలో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరవేస్తే జిల్లాకు విశేష గుర్తింపు లభిస్తుందని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని సానుకూల సందేశాలతో జిల్లాను ప్రమోట్ చేయాలని సూచించారు. ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఏరు రివర్ ఫెస్టివల్ను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా22వ తేదీన బెండలపాడు లోని కనిగిరి గుట్టల ట్రెక్కింగ్,23వ తేదీన కిన్నెరసాని రివర్ వాక్ ముత్తాపురం నుండి మొతలగూడెం బ్రిడ్జి వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల వాకింగ్ కార్యక్రమం,24వ తేదీన పాల్వంచలోని శ్రీనివాస్ గిరి గుట్ట ట్రెక్కింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 26వ తేదీన దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్పలో సాయంత్రం 4.30 గంటలకు ట్రైబల్ ఈవినింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యాలు, సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 27వ తేదీన భద్రాచలం గోదావరి నది ఒడ్డున సాంస్కృతిక కార్యక్రమాలు, ఆసక్తి గల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని తెలిపారు. 28వ తేదీన గోదావరి నది ఒడ్డున సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు,29వ తేదీన పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ,30వ తేదీన వైకుంఠ ద్వార దర్శనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం గోదావరి నది ఒడ్డున క్యాంపులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటిలో ఆసక్తి గల యువత, పర్యాటకులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు జిల్లాలో జరుగుతున్న పర్యాటక, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో భాగస్వాములై, విస్తృత స్థాయిలో ప్రజలకు చేరవేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. యువతను చైతన్యపరచే విధంగా సానుకూల దృక్పథంతో కార్యక్రమాలను ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్
- భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజు పేట,జగదీశ్ కాలనీల్లో భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం



**భద్రాచలం డిసెంబర్20( సమయం న్యూస్).:** జి ల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజుపేట,జగదీశ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 66 ద్విచక్ర వాహనాలను,05 ఆటోలను,ఒక ట్రాలీను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా 85 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకుని,సంభంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తవం దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం,కోడిపందాలు,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు తిరుపతి ,స్వప్న,సతీష్,శ్యామ్,సీఆర్పిఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా స్థాయి విద్యా -వైజ్ఞానిక ప్రదర్శన.

## ప్రధాన ఆకర్షణగా విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు

**అదిలాబాద్ డిసెంబర్20( సమయం న్యూస్).:** పట్టణంలోని కాన్వెంటు పాఠశాలలో రెండు రోజుల పాటు కొనసాగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్-విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచించే విధంగా ఉపాధ్యాయులు వారిని ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, వారు సమాజ సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనలను కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. వినూత్న ఆవిష్కరణల విభాగంలో తెలంగాణలో ఐదవ స్థానం సాధించడం ప్రత్యేక గర్వకారణమని చెప్పారు. అలాగే, రాష్ట్ర స్థాయి పోటీలు కామారెడ్డి లో జరగనున్నందున, విద్యార్థులను జాతీయ స్థాయికి ఆవిష్కరణలు ఎంపిక అయ్యేలా సన్నద్ధం చేయాలని సూచించారు.

ఈ ప్రదర్శనలో మొత్తం దాదాపు 600 ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఇందులో వైజ్ఞానిక విభాగం - 555, ఇన్స్పైర్ విభాగం - 46 ఎగ్జిబిట్లు ఏర్పాటు చేసారు. సైన్స్ ఫెయిర్ విభాగం - 50, ఇన్స్పైర్ విభాగం - 5 ప్రత్యేక ప్రదర్శనలను ఎంపిక చేశారు. ఉత్తమ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు సృష్టించిన సోలార్ ఎనర్జీ, విండ్పవర్, పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, ఆరోగ్యం, రోడ్డు భద్రత, రవాణ, ఆధునిక సాంకేతిక విజ్ఞానం వంటి ప్రదర్శనలు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్ర, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డీఈఓ రాజేశ్వర్, ట్రస్మా అధ్యక్షుడు రంగినేని పవన్ రావు, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ మారియ రోజ్, సెక్టోరియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మారుతున్న నేరాలకు అనుగుణంగా వృత్తి నైపుణ్యం సాధించాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్
- శిక్షణకు వెళ్ళుతున్న కానిస్టేబుళ్ళుకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపిఎస్
- సైబరు మోసాలను చేధించే నైపుణ్యాలను శిక్షణలో అందిపుచ్చుకోవాలన్న జిల్లా ఎస్పీ

**విజయనగరం డిసెంబర్20( సమయం న్యూస్).:** విజయనగరం జిల్లా పోలీసుశాఖకు ఎంపికైన 116మంది కానిస్టేబుళ్ళు 9 మాసాల ప్రాధమిక శిక్షణ నిమిత్తం పోలీసు శిక్షణ కేంద్రాలకు వెళ్ళే సమయంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వారితో మమేకమై, వారు శిక్షణలో అనుసరించాల్సిన తీరు, క్రమశిక్షణ పట్ల జిల్లా పోలీసు కార్యాలయం వద్ద డిసెంబరు 20న దిశా నిర్దేశం చేసారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసుశాఖలో విధులు నిర్వహించడం సులువుగా లభించే అవకాశం కాదన్నారు. ఉద్యోగం సాధించేందుకు శారీరకంగా మంచి నైపుణ్యం, రాత పరీక్షలో ప్రతిభ కనబరిస్తేనే సాధ్యమైందన్న విషయాన్ని మరువరాదన్నారు. పోలీసు ఉద్యోగం మిగిలిన శాఖలకు భిన్నమైనదని, విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. మారుతున్న నేరాలకు అనుగుణం గా వృత్తి నైపుణ్యంను మెరుగుపర్చుకొని, సాంకేతికతతో నేరాలను నియంత్రించడం, నమోదైన కేసులను చేధించడం చేయాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా, సమాజంలో తప్పు చేసిన వ్యక్తులను సంస్కరించాల్సిన బాధ్యత కూడా పోలీసులపైనే ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో సైబరు నేరాలు, మోసాలు మనకు ఛాలెంజింగుగా నిలుస్తున్నాయన్నారు. వీటిని చేధించేందుకు మనం కనబడని శత్రువుతో పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. పోలీసుశాఖలో మంచి ప్రతిభ కనబరిస్తే ఉన్నతంగా ఎదగవచ్చునన్నారు. సాధించింది కానిస్టేబులు ఉద్యోగమేనన్న నిరాశ వద్దని, మంచి క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహిస్తే ఎస్ఐ, సిఐ, డిఎస్పీ, ఎస్పీ స్థాయికి కూడా ఎదగవచ్చునన్నారు. కావున, పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టి, వివిధ చట్టాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. శారీరక దారుఢ్యాన్ని మెరుగువర్చు కోవాలని, కంప్యూటరు శిక్షణలో మెళుకవలను అందిపుచ్చుకొని, సైబరు నేరాలను చేదించడం, నియంత్రించడం చేయాలన్నారు. 9 మాసాల శిక్షణ పూర్తయ్యేనాటికి ప్రతీ ఒక్కరూ మెరికల్లా తయారవ్వాలన్నారు. సమాజానికి పట్టిన జబ్బును వదిలించే ఒక డాక్టరులాగ పోలీసులు పని చేయాల్సి ఉంటుందన్నారు. సమాజంలో తప్పు చేసిన వ్యక్తులను శిక్షించడంతోపాటు, వారిని సంస్కరించి, సన్మార్గంలో నడిపించాల్సి ఉంటుందన్నారు. శిక్షణ పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వద్దని, క్రమశిక్షణ, అంకిత భావంతో ప్రాధమిక శిక్షణ పూర్తి చేసి విజయనగరం జిల్లాకు, మీ తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరును తీసుకొని రావాలన్నారు. శిక్షణ ప్రారంభ దశలో వచ్చే అవరోధాలను మనోధైర్యంతో ఎదుర్కోవాలన్నారు. శిక్షణ కాలంలో అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవద్దని, పూర్తిగా శిక్షణ పైనే మనస్సు లగ్నం చేసి, నైపుణ్యాలను సాధించాలని, జిల్లా పోలీసుశాఖకు భవిష్యత్తులో మీరు కీలకంగా మారాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళా కానిస్టేబుళ్ళుగా జిల్లా నుండి ఎంపికైన 38 మంది ఒంగోలు పోలీసు శిక్షణ కేంద్రానికి, 78 మంది కానిస్టేబుళ్ళుగా ఎంపికైన పురుషులను చిత్తూరు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి వెళ్ళుతున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరవు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిసిఎస్ సిఐ ఎస్.కాంతారావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐ నీలిమ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇషాన్ కిషన్, రింకూసింగ్‌ల రీఎంట్రీ

### శుభ్‌మన్ గిల్, జితేష్ శర్మలకు నిరాశ

### న్యూజిలాండ్ తో టి20 సిరీస్‌కు జట్టు ఎంపిక..

### జనవరి 21న ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం

### 2026 టీ20 వరల్డ్ కప్ కూ ఇదే జట్టు





వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో ఆడబోయే 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. అయితే వికెట్ కీపర్ ఇషాన్ కిషన్, బ్యాటర్ రింకూ సింగ్‌లకు అవకాశం వరించింది. అలాగే, జితేష్ శర్మకు సైతం ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు. గిల్, జితేష్ స్థానంలో రింకూ సింగ్, ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నారు.. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ జనవరి 21 న ప్రారంభం కానుంది. జనవరి 31తో చివరి టీ20 జరుగుతుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన జట్టు 2026 టీ20 వరల్డ్ కప్ ఆడుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. జితేష్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను టీ20 వరల్డ్ కప్ జట్టు నుంచి తొలగించారు. వారికి బీసీసీఐ అవకాశం ఇవ్వలేదు. 2026 టీ20 వరల్డ్ కప్, న్యూజిలాండ్‌తో టీ20ల సిరీస్‌కు నలుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు వికెట్ కీపర్లు, ఇద్దరు స్పిన్ ఆల్ రౌండర్లు, ఇద్దరు పేస్ బౌలర్ ఆల్ రౌండర్లు, ముగ్గురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లను బీసీసీఐ ఎంపిక చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్నాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆల్ రౌండర్లు, స్పెషలిస్ట్ బ్యాటర్లు, వికెట్ కీపర్ బ్యాటర్లు, స్పిన్నర్లు, పేసర్లు కలిపి మెం-త్తం 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ జట్టులో ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ కిషన్ జార?ండ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. కిషన్ 500కు పైగా పరుగులు చేశాడు. జితేష్ శర్మ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అలాగే, రింకూ సింగ్ కూడా జట్టులోకి రాబోతున్నాడు. రింకూ దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భారత జట్టులో లేడు. ఫామ్ లేమితో సతమతం అవుతున్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను కివీస్‌తో భారత టీ20 జట్టు నుంచి, టీ20 వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేయలేదు. కాగా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ 2026 జరగనుండటంతో రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. గాయపడ్డ ఆటగాళ్ల స్థానంలో కొత్త ప్లేయర్లను ఎంపిక చేయడం ఇబ్బంది కాదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.మెగా టోర్నీలకు జట్టు ప్రకటించినప్పుడు రిజర్వ్ ప్లేయర్లను కూడా ప్రకటిస్తారు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్ల స్థానంలో వారిని జట్టులోకి తీసుకుంటారు. అయితే టీ20 ప్రపంచకప్ 2026 టీమ్‌కు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదు. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దేవజిత్ సైకియా వివరణ ఇచ్చాడు. 'ఈ టోర్నీ మన దేశంలోనే జరుగుతోంది కాబట్టి ఎవరైనా ఆటగాళ్లకు బదులుగా ఇతరులను ఎంపిక చేయడంలో మాకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందుకే ఈ జట్టు కోసం ప్రత్యేకంగా రిజర్వ్ ఆటగాళ్లను ప్రకటించలేదు.'అని దేవజిత్ సైకియా చెప్పుకొచ్చాడు.

**న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టు(టీ20 ప్రపంచకప్ జట్టు):**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా.

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్ 2026 షెడ్యూల్**

జనవరి 21 - 1వ టీ20: జామ్తా (రాత్రి 7 గంటలకు)
జనవరి 23 - 2వ టీ20: రాయ్‌పూర్ (రాత్రి 7 గంటలకు)
జనవరి 25 - 3వ టీ20: గౌహతి (రాత్రి 7 గంటలకు)
జనవరి 28 - 4వ టీ20: విశాఖపట్నం (రాత్రి 7 గంటలకు)
జనవరి 31 - 5వ టీ20: తిరువనంతపురం (రాత్రి 7 గంటలకు)




# చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులతో పాటు 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. మరే భారత ఆటగాడు కూడా కనీసం 1000 పరుగులు, 100 వికెట్లు తీయలేదు. సౌతాఫ్రికాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో హార్దిక్ పాండ్యా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన సంగతి తెలిసిందే. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన హార్దిక్.. తొలి 7 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. 16 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని భారత్ తరపున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ సిరీస్‌లోనే 100 వికెట్లు మైలురాయి అందుకున్న హార్దిక్ పాండ్యా.. టీ20ల్లో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన తొలి పేస్ ఆల్‌రౌండర్‌గా చరిత్రకెక్కాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో బంగ్లాదేశ్ స్పిన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ 149 వికెట్లు, 2551 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నారు. మలేసియా స్పిన్ ఆల్‌రౌండర్ వీరణ్‌దీప్ సింగ్ 109 వికెట్లతో పాటు 3180 పరుగులు చేయగా.. అఫ్గానిస్థాన్ స్పిన్‌ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ 2147 పరుగులతో పాటు 104 వికెట్లు తీసాడు. జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా 102 వికెట్లతో పాటు 2883 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా 101 వికెట్లతో 2002 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మ(42 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా(25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 63) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సౌతాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బోష్ రెండు వికెట్లు తీయగా.. ఓట్నీల్ బార్ట్‌మన్, జార్జ్ లిండే తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులే చేసి ఓటమిపాలైంది. క్వింటన్ డికాక్(35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 65) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. డెవాల్డ్ బ్రెవిస్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(4/53) నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించగా.. అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ తీసాడు. జస్ప్రీత్ బుమ్రా(2/17) రెండు వికెట్లు పడగొట్టాడు.

# గౌతమ్ జట్టు మేనేజర్‌గా వ్యవహరించాలి

**భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్**



టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇటీవల కాలంలో అనేక విమర్శలకు గురవుతున్నాడు. ఏడాది కాలంలోనే స్వదేశంలో వరుసగా జరిగిన రెండు టెస్టు సిరీస్‌లు క్లీన్ స్వీప్ అవ్వడంతో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. జట్టులో గంభీర్ ఫేవరెటిజం చూపిస్తున్నాడన్న ప్రచారమూ జరుగుతోంది. ఈ క్రమంలో భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తాజాగా గంభీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ కోచ్ కాదని, అతడు భారత జట్టు మేనేజర్ అని అన్నాడు. రీసెంట్‌గా కోల్‌కతాలో జరిగిన 'ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలు' కార్యక్రమంలో కపిల్ దేవ్ పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లోనే కపిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. మోడ్రన్ క్రికెట్‌లో, ప్లేయర్లను మేనేజ్ చేయడమే హెడ్ కోచ్ పాత్ర అని, అంతేకానీ నేరుగా వాళ్లను కోచింగ్ చేయడం కాదని కపిల్ అన్నాడు. 'ఈ రోజుల్లో కోచ్ అనే పదం కామన్ అయిపోయింది. కానీ గౌతమ్ గంభీర్ కోచ్‌గా కాదు, జట్టుగా మేనేజర్‌గా వ్యవహరించాలి. స్కూల్, కాలేజీలో బోధించేవారిని కోచ్ అనాలి. వాళ్లే నిజమైన కోచ్‌లు. అదే అంతర్జాతీయ స్థాయిలో అందరూ నిపుణులే. అలాంటిది లెగ్- స్పిన్నర్ లేదా వికెట్ కీపర్‌కు ఒక హెడ్ కోచ్ ఆట ఎలా నేర్పించగలడు అందుకే వాళ్లను సరిగ్గా మేనేజ్ చేయడమే ఇక్కడ గంభీర్ పని. జట్టులోని ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపడమే ఒక మేనేజర్ లేదా కెప్టెన్ బాధ్యత. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు అండగా ఉండాలి. నేనైతే సెంచరీలు సాధించే ప్లేయర్లతో డిన్నర్ చేయడం కంటే, ఫామ్‌లో లేని ఆటగాళ్లతో ఎక్కువ సమయం గడిపేందుకు ప్రాధాన్యం ఇస్తాను. ఇక్కడ వ్యక్తిగత ప్రదర్శన ముఖ్యం కాదు, జట్టును ఒకతాటిపైకి తీసుకురావడం ముఖ్యం' అని అన్నాడు. అలాగే చాలా మంది పాతకాలపు క్రికెటర్లు ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా మారలేదనే వాదనలను కపిల్ దేవ్ తోసిపుచ్చాడు. ఈ జనరేషన్‌లో సునీల్ గావస్కర్ క్రికెట్ ఆడి ఉంటే, అత్యుత్తమ టీ20 బ్యాటర్ అయ్యేవాడని చెప్పాడు. ఈ సందర్భంగా కోల్‌కతా క్రికెట్ సంస్కృతిని 1983 వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసించాడు.



# మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే గిల్‌ను తప్పించాం

**టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే శుభ్‌మన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. టాపార్డర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్ కోసం గిల్‌ను తప్పించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదని, అతని క్లాస్ బ్యాటింగ్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఇషాన్ కిషన్, రింకూ సింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'శుభ్‌మన్ గిల్ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదు. టీమ్ కాంబినేషన్ కోసమే అతన్ని పక్కనపెట్టాల్సి వచ్చింది. టాపార్డర్‌లో మాకు ఒక వికెట్ కీపర్ కావాల్సి వచ్చింది. అంతే తప్పా శుభ్‌మన్ గిల్ ఫామ్ గురించి కాదు. అతని క్వాలిటీ మీద మాకు ఎలాంటి సందేహాలు లేవు. అతను ఒక అద్భుతమైన ఆటగాడు. మాకు రింకూ సింగ్ అవసరం ఏర్పడింది. అలాగే వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించాలనుకున్నాం. అందుకే రకరకాల కాంబినేషన్లకు అనుగుణంగా ఉండటానికి మేం ఫ్లెక్సిబిలిటీని కోరుకున్నాం. ఆ కారణంతోనే ఈ జట్టును ఎంచుకున్నాం. గిల్ క్లాస్ విషయంలో మాకు ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు లేవు'అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. తన పేలవ ఫామ్‌పై స్పందించిన సూర్యకుమార్ యాదవ్.. త్వరలోనే మునపటి సూర్యను చూస్తారని విశ్వాసం వ్యక్తం చేశాడు. 'ఈ గడ్డు కాలం చాలా కాలంగా కొనసాగుతోంది. ఆటగాళ్లందరూ తమ కెరీర్‌లో ఏదో ఒక సమయంలో ఇలాంటి దశను అనుభవిస్తారు. ఈ కఠిన పరిస్థితులను ఎలా అధిగమించాలో నాకు తెలుసు. లోపాలను సరిదిద్దుకోవడానికి నాకు సమయం ఉంది. త్వరలోనే మీరు కచ్చితంగా బ్యాటర్ సూర్యను మళ్లీ చూస్తారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

# అక్షర్ పటేల్‌కు ఊహించని ప్రమోషన్

వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది. నిన్న అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్యకుమార్ యాదవ్ ఆలస్యంగా రావడంతో ప్రెస్ కాన్ఫరెన్స్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైంది. 2024 ప్రపంచకప్ గెలిచిన జట్టుతో పోలిస్తే ఈసారి టీమిండియాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ తర్వాత.. దాదాపు ఏడు కొత్త ముఖాలు ఈ మెగా టోర్నీలో కనిపించబోతున్నాయి. యువ ఆటగాళ్లపై నమ్మకంతో పాటు అనుభవజ్ఞుడైన అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ప్రపంచకప్‌తో పాటు వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఇవే జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో యశస్వి జైస్వాల్, రింకూ సింగ్‌ల విషయంలో తీవ్ర చర్చ జరగగా, రింకూను ప్రధాన జట్టులోకి తీసుకుని జైస్వాల్‌ను రిజర్వ్ ప్లేయర్‌గా ఉంచారు. అలాగే ఐపీఎల్‌లో మెరిసిన నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్‌లను కూడా బ్యాకప్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో స్పిన్ విభాగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లను సెలెక్టర్లు జట్టులోకి ఆహ్వానించారు.





# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఆనాటి ఘటనలు తలచుకుంటేనే
# భయమేస్తోంది

### నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.




# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా



రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ప్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా



### 25న వస్తోన్న భారర్ థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు ముందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# అర్హతకు పట్టం కట్టే ఏకైక పార్టీ బీజేపీ

**దేశ యువతకు నితిన్ నబీన్ ప్రయాణం స్ఫూర్తిదాయకం**

**బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిని కలిసిన ఓబీసీ నేత చాటపర్తి పోసిబాబు**



**అమరావతి, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
బీజేపీలో సామాన్య కార్యకర్తలకు, అర్హత కలిగిన నాయకులకు ఎప్పుడూ సముచిత స్థానం లభిస్తుందని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాటపర్తి పోసిబాబు అన్నారు. న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నితిన్ నబీన్ సిన్హాను పోసిబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోసిబాబు మాట్లాడుతూ.. పార్టీలో అంచలంచెలుగా ఎదిగి, నేడు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ సిన్హా ప్రస్థానం దేశ యువతకు కచ్చితంగా ప్రేరణ ఇస్తుందన్నారు. కష్టపడి పనిచేసే వారికి, అర్హతకు నిజమైన విలువ ఇచ్చే పార్టీ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఈ నియామకం మరోసారి రుజువు చేసిందని ఆయన కొనియాడారు. నితిన్ నబీన్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దుబాయ్‌లో మంత్రి నిమ్మలకు బ్రహ్మరథం

**'ఎన్టీఆర్' పుస్తకావిష్కరణ**

**మూడు రోజుల పర్యటనలో బిజీబిజీగా మంత్రి రామానాయుడు**

**ఎన్నారైలతో ఆత్మీయ సమ్మేళనం**

**నేడు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్న మంత్రి**



**దుబాయ్/అమరావతి, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్ధన్‌లకు దుబాయ్ గడ్డపై ప్రవాసాంధ్రులు నీరాజనం పట్టారు. తెలుగు ఎన్నారైల ఆహ్వానం మేరకు మూడు రోజుల పర్యటన నిమిత్తం శనివారం తెల్లవారుజామున దుబాయ్ చేరుకున్న మంత్రి బృందానికి ఏపీ ఎన్నార్టీఎస్ దుబాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మొదటి రోజు దుబాయ్‌లోని 'ది ఫస్ట్ కలెక్షన్' బిజినెస్ హోటల్‌లో 'గ్రీట్ అండ్ మీట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేదికపై మంత్రి నిమ్మల, టి.డి. జనార్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొని 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అబుదాబిలోనూ ప్రవాసులు మంత్రిని కలిసి ఆత్మీయతను పంచుకున్నారు. నేడు క్రిస్మస్ వేడుకలు: రెండో రోజైన ఆదివారం దుబాయ్ తెలుగు మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రవాసులతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి దూరంగా ఉన్నా, జన్మభూమి అభివృద్ధిని కోరుకుంటున్న వారి మనసు గొప్పదని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సహకారం, ప్రధాని మోదీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అందిస్తోందని వివరించారు. జల వనరుల నిర్వహణ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రవాసులు ప్రశంసించారు.

# మోదీ అంటే నాకు భక్తి

**దేశం కోసం మోదీ చేస్తున్న పనులే నన్ను ఆకర్షించాయి**

**కమలం గూటికి సినీ నటి ఆమని**

**కిషన్ రెడ్డి, రామచందర్ రావు సమక్షంలో బీజేపీలో చేరిక**

**వికసిత భారత్ లక్ష్య సాధనలో ఆమని పాత్ర కీలకం: బీజేపీ చీఫ్**



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
ప్రముఖ సినీ నటి ఆమని భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావు సమక్షంలో ఆమె బీజేపీ కండువా కప్పుకున్నారు. పార్టీ పెద్దలు ఆమెకు సభ్యత్వం అందించి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమని మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీలో చేరడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేడు మనమంతా భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నామని తెలిపారు. "దేశం కోసం మోదీ చేస్తున్న మంచి పనులు చూసి నేను ఆకర్షితురాలినయ్యాను. ఆయనంటే నాకు భక్తి. ఆయన పాలన చూసి స్ఫూర్తి పొందాను. ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతోనే నేడు బీజేపీలో చేరాను" అని ఆమని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు మాట్లాడుతూ.. గౌరవప్రదమైన నటనతో, సామాజిక స్పృహతో ప్రజల మనసు గెలుచుకున్న నటి ఆమని అని కొనియాడారు. ప్రధాని దార్శనికత, నాయకత్వం నచ్చి ఆమె దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. ఆమె అనుభవం, ప్రజాదరణ 'వికసిత భారత్' లక్ష్య సాధనలో క్రియాశీలక పాత్ర పోషిస్తాయని ఆకాంక్షించారు.

# 'స్వచ్ఛ ఆంధ్ర'తో తగ్గిన సీజనల్ వ్యాధులు

- పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష..
- వ్యాధుల నివారణే లక్ష్యం
- ప్రజారోగ్యానికి ప్రభుత్వం రూ. 30 వేల కోట్లు వెచ్చిస్తోంది
- పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు.. పంచాయతీ సెక్రటరీపై మంత్రి ఆగ్రహం
- నూజివీడులో యంత్రాలతో పారిశుద్ధ్య నిర్వహణ
- మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందని, దీనివల్ల రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల తీవ్రత గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. డిసెంబర్ 20న నూజివీడు మండలం మోర్ఛపూడి గ్రామంలో జరిగిన 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పర్యటనలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన మంత్రి.. అక్కడక్కడా అపరిశుభ్రత కనిపించడంతో పంచాయతీ కార్యదర్శిపై మండిపడ్డారు. పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. వ్యాధులకు ముఖ్య కారణం అపరిశుభ్ర వాతావరణమేనని స్పష్టం చేశారు. "వ్యాధులు వచ్చాక చికిత్స చేయడం కంటే, అసలు రాకుండా నివారించడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అందుకే ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు రూ. 30 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోంది," అని మంత్రి వివరించారు. ప్రజలు అనారోగ్యం పాలైతే శారీరకంగానే కాక, ఆర్థికంగా కూడా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పిలుపు మేరకు ప్రతి నెలా మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా అందరూ భాగస్వాములవుతున్నారని తెలిపారు. ఒక్క రోజులో మార్పు రాదని, నిరంతర ప్రక్రియ ద్వారానే ఫలితాలు వస్తాయన్నారు. డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలుతాయని, మన అజాగ్రత్తే అనారోగ్యానికి కారణమని హెచ్చరించారు. కరోనా నేర్పిన పాఠంతో వ్యక్తిగత పరిశుభ్రత పెంచుకోవాలని సూచించారు. నూజివీడు నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు త్వరలో ప్రత్యేక యంత్రాలను కొనుగోలు చేసి, వీధులను శుభ్రం చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భద్రు, ఎంపీడీవో, పార్టీ అధ్యక్షులు వాసు, నాని, ఆది, రాము, కిషోర్, ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# టీటీడీకి ఇండియన్ బ్యాంక్ భారీ విరాళం

**అలిపిరిలో కొత్త స్కానర్**

**భద్రత కోసం రూ. 37.97 లక్షల విరాళం అందజేత**

**అదనపు ఈవో వెంకయ్య చౌదరికి డీడీ అందించిన బ్యాంక్ అధికారులు**



**తిరుమల, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఇండియన్ బ్యాంక్ ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 37,97,508 విరాళాన్ని అందజేసింది. అలిపిరి చెక్ పోస్ట్ వద్ద భక్తుల లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు అత్యాధునిక సెక్యూరిటీ స్కానర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్కానర్ కొనుగోలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ ఈ మొత్తాన్ని విరాళంగా ప్రకటించింది. శనివారం తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ ప్రణేశ్ కుమార్.. రూ. 37,97,508 విలువైన డిమాండ్ డ్రాఫ్ట్ ను టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం.సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగం చిరస్మరణీయం

**మత సామరస్యం కోసం యువత కృషి చేయాలి**

**ఒంగోలులో ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడి వర్ధంతి**




**ఒంగోలు, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగం చిరస్మరణీయమని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో అష్ఫాఖుల్లా ఖాన్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ధరణికోట లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత, ముస్లిం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన అష్ఫాఖుల్లా ఖాన్ ధైర్యసాహసాలను కొనియాడారు. నేటి యువతరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుని, దేశంలో మత సామరస్యం వెల్లివిరిసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మహమ్మద్ బుజ్జి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది షేక్ కరీముల్లా, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం, రెడ్ స్టార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భీమవరపు సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే ఏఐబీఎస్పీ జిల్లా కార్యదర్శి కామేపల్లి అయ్యప్ప, బహుజన నాయకులు చైతన్య ప్రసాద్, బుద్ధిస్ట్ సొసైటీ నాయకులు మురహరి, దళిత సంఘం నాయకులు కొమ్ము శ్యామ్యూల్, మహిళా నాయకురాలు లక్ష్మి, ఇతర నాయకులు ఇస్మాయిల్, సలార్, సత్తార్ హాజరై నివాళులర్పించారు.

# తిరుమల 'పరకామణి' ప్రక్షాళన జరగాల్సిందే

## హైకోర్టు కీలక ఆదేశాలు

- కానుకల లెక్కింపులో ఏఐ, రోబోటిక్స్ వాడండి
- మానవ ప్రమేయం తగ్గించండి
- టీటీడీకి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ స్పష్టమైన ఆదేశాలు
- రెండు వారాల్లో తక్షణ చర్యల నివేదిక
- 8 వారాల్లో శాశ్వత ప్రణాళిక
- నిందితుడు రవికుమార్ ఆస్తుల వివరాలు సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఏసీబీకి ఆదేశం




**అమరావతి, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**
తిరుమల శ్రీవారి ఆలయంలోని పరకామణి (కానుకల లెక్కింపు) వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ని ఆదేశించింది. కానుకల లెక్కింపులో చోరీలు, నిధుల దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. పరకామణిలో సంస్కరణలను రెండు దశల్లో (తక్షణ, శాశ్వత) చేపట్టాలని కోర్టు నిర్దేశించింది. హుండీల సీలింగ్, రవాణా, లెక్కింపు ప్రక్రియలో భద్రతాపరమైన మార్పులపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలి. కానుకల వర్గీకరణ, విదేశీ కరెన్సీ గుర్తింపు, విలువైన లోహాలు, రాళ్లను వేరు చేయడానికి ఏఐ ఆధారిత టెక్నాలజీని వాడాలి. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణుల సాయం తీసుకోవాలి. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా నివేదిక ఇవ్వాలి. భక్తులు సమర్పించే కానుకలు వారి విశ్వాసానికి ప్రతీక అని, వాటిని కాపాడాల్సిన నైతిక, ధార్మిక బాధ్యత టీటీడీపై ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియలో చిన్న లోపం జరిగినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హెచ్చరించారు. నిందితుడి ఆస్తుల వివరాలు ఇవ్వండి: ఇదే కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను వారంలోపు సీల్డ్ కవర్‌లో సమర్పించాలని ఏసీబీ డీజీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.

# నెట్ కార్బన్ జీరో రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం

- గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గింపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఒక యూనిట్ విద్యుత్ పొదుపు.. రెండు యూనిట్ల ఉత్పత్తితో సమానం
- ఇంధన పరిరక్షణలో జాతీయ స్థాయిలో ఏపీ అగ్రగామి
- 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో క్లీన్ ఎనర్జీకి పెద్దపీట
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్




**విజయవాడ, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గించి, రాష్ట్రాన్ని 'నెట్ కార్బన్ జీరో'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ చైర్మన్ కె. విజయానంద్ స్పష్టం చేశారు. కర్బన రహిత రాష్ట్ర సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని వివంతా హోటల్‌లో శనివారం జరిగిన 'ఎనర్జీ కన్జర్వేషన్ వీక్' ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులను ప్రదానం చేశారు. విజయానంద్ మాట్లాడుతూ.. ఇంధన పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ గత నాలుగేళ్లుగా జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలుస్తోందని, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2015 హుదూద్ తుఫాన్ తర్వాత విశాఖలో వీధి దీపాలను ఎల్‌ఈడీగా మార్చడం వల్ల 45% విద్యుత్ ఆదా అయిందని, వీటి పర్యవేక్షణకు బాక్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. 2 కోట్లకు పైగా గృహాలకు ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేయడం ద్వారా 30% విద్యుత్ ఆదా సాధ్యమైందన్నారు. మున్సిపల్ చట్టంలో మార్పులు తెచ్చి, కొత్త భవనాలకు ఎనర్జీ ఎఫీషియంట్ పరికరాల వాడకాన్ని తప్పనిసరి చేశామని, ఇప్పటికే 2000-3000 భవనాలను 'గ్రీన్ బిల్డింగ్స్'గా గుర్తించామని తెలిపారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో భాగంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తెచ్చామన్నారు. రాబోయే ఐదేళ్లలో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 100 గిగావాట్ల ఉత్పత్తికి అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. పాఠశాల దశ నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు 1600 ఎనర్జీ లిటరసీ క్లబ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏపీ జెన్కో ఎండి, ఏపీఎస్ఈ సీఎం సీఈవో ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ.. డిసెంబర్ 14 నుంచి 20 వరకు జరిగిన ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, రైతులు, పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఇండస్ట్రీస్, డిస్కంలు, రవాణా శాఖ వంటి అన్ని విభాగాల సమన్వయంతో ఇంధన సామర్థ్య ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఏపీసీ సీఎండీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ.. "ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే" అని గుర్తుచేశారు. ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల వ్యవసాయంలో, అనవసర వినియోగం వల్ల గృహాల్లో విద్యుత్ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన రిమోట్ స్ట్రీట్ లైట్ మానిటరింగ్ విధానాన్ని రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. అవార్డుల ప్రదానం: కార్యక్రమంలో ఇండస్ట్రీస్, సిమెంట్, ఫార్మా, హోటల్స్, ఆర్టీసీ డిపోలు తదితర విభాగాల్లో ఉత్తమ ఇంధన పొదుపు పాటించిన సంస్థలకు అవార్డులు అందించారు. షార్ట్ వీడియో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ (రూ. 20,000), ద్వితీయ (రూ. 10,000), తృతీయ (రూ. 5,000) నగదు బహుమతులు, కన్సోలేషన్ ప్రైజ్‌లను ప్రదానం చేశారు.

# నేడు పల్స్ పోలియో

- 54 లక్షల మంది చిన్నారులే లక్ష్యం
- ఉండవల్లిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 38,267 పోలియో బూత్‌లు ఏర్పాటు
- సిద్ధంగా ఉన్న 98.99 లక్షల డోసులు
- మిగిలిన వారికి 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి టీకాలు

**అమరావతి, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా డిసెంబర్ 21న (ఆదివారం) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ సర్వం సిద్ధం చేసింది. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేందుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 54,07,663 మంది ఐదేళ్ల లోపు పిల్లలకు చుక్కల మందు వేయడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన 98,99,300 డోసులను ఇప్పటికే జిల్లాలకు చేరవేశారు. రాష్ట్రవ్యాప్తంగా 38,267 పోలియో బూత్‌లను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ కోసం జిల్లాల వారీగా నోడల్ ఆఫీసర్లను నియమించారు. డిసెంబర్ 21న బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా చిన్నారులు మిగిలిపోతే, వారి కోసం 22, 23 తేదీల్లో 76,534 బృందాలు ఇంటింటికీ వెళ్లి టీకాలు వేస్తాయి. టీకా వేసిన వారికి ఇంటిపై 'పీ' అని, వేయని వారికి 'ఎక్స్' అని మార్క్ చేస్తారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నిర్మానుష ప్రాంతాలు, సంచార జాతుల కోసం ప్రత్యేకంగా 1140 ట్రాన్సిట్ బూత్‌లు, 1854 మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. 2014లోనే భారత్ పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ, పొరుగున ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఇంకా వైరస్ ఆనవాళ్లు ఉన్నాయి. మన రాష్ట్రంలో 2008లో చివరి కేసు నమోదైంది. భవిష్యత్తులో ఈ వైరస్ దరిచేరకూడదనే ఉద్దేశంతోనే అదనపు డోస్‌గా ఈ పల్స్ పోలియోను నిర్వహిస్తున్నామని కమిషనర్ తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు చుక్కల మందు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.



# మారుతున్న నేరాలకు తగ్గట్టు నైపుణ్యం పెంచుకోవాలి

- సైబర్ నేరగాళ్లు కనబడని శత్రువులు
- సాంకేతికతపై పట్టు సాధించాలి
- ఎస్పీ దామోదర్
- శిక్షణకు వెళ్తున్న 116 మంది కానిస్టేబుళ్లకు ఎస్పీ దిశానిర్దేశం
- సమాజ రుగ్మతలను తొలగించే వైద్యుల్లా పోలీసులు పనిచేయాలి



**విజయనగరం, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

పోలీసు ఉద్యోగం ఇతర శాఖల ఉద్యోగాల వంటిది కాదని, దీనికి అత్యంత క్రమశిక్షణ, అంకితభావం అవసరమని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖకు ఎంపికై, 9 నెలల ప్రాథమిక శిక్షణ కోసం వెళ్తున్న 116 మంది కానిస్టేబుళ్లకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో నేరాల సరళి మారుతోందని, ముఖ్యంగా సైబర్ నేరాలు పోలీసులకు పెద్ద సవాలుగా మారాయన్నారు. సైబర్ నేరగాళ్లు కనబడని శత్రువులని, వారిని ఎదుర్కోవాలంటే సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శిక్షణలో కంప్యూటర్ నైపుణ్యాలు, చట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమాజంలో తప్పు చేసిన వారిని శిక్షించడమే కాకుండా, వారిలో మార్పు తెచ్చి సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఎస్పీ అన్నారు. సమాజానికి పట్టిన జబ్బును నయం చేసే డాక్టర్‌లా పోలీసులు పనిచేయాలని హితవు పలికారు. కానిస్టేబుల్‌గా చేరామని నిరాశ పడొద్దని, క్రమశిక్షణతో పనిచేస్తే ఎస్పీ స్థాయి వరకు ఎదిగే అవకాశం ఉంటుందని ధైర్యం చెప్పారు. జిల్లా నుంచి ఎంపికైన వారిలో 38 మంది మహిళా కానిస్టేబుళ్లు ఒంగోలు శిక్షణ కేంద్రానికి, 78 మంది పురుష కానిస్టేబుళ్లు చిత్తూరు శిక్షణ కేంద్రానికి వెళ్తున్నట్లు ఎస్పీ తెలిపారు. శిక్షణలో వచ్చే అవరోధాలను అధిగమించి, జిల్లాకు, తల్లిదండ్రులకూ మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఓ ఏఓ పి.శ్రీనివాసరావు, సిఐలు లీలారావు, కాంతారావు, ఆర్ఐలు గోపాల నాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ప్రగతికి మెట్టు

**విద్యార్థులకు 'ముస్తాబు'**

**అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి**

**ఐటీడీఏ పీవో రాము నాయక్**

**పాలకుంట, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోగలరని, తద్వారా చదువులో రాణించగలరని కె.ఆర్.పురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) రాము నాయక్ అన్నారు. శుక్రవారం పాలకుంటలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన 'ముస్తాబు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంపొందించేందుకు, వారిని నిరంతరం పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ముస్తాబు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పరిశుభ్రత లోపం వల్ల ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యం బారిన పడకూడదన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యార్థులు గోళ్లు, జుట్టు, పాఠశాల యూనిఫామ్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల దినచర్యను పర్యవేక్షిస్తూ, వారిలో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని ఆదేశించారు. అనంతరం ఎన్.ఆర్.పాలెంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల క్వార్టర్స్ పనులను పీవో పరిశీలించారు. అలాగే బుట్టాయగూడెం మండలం దొరమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్మిస్తున్న 'బర్త్ వెయిటింగ్ హాల్' పనులను తనిఖీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన విద్యా, ఆరోగ్య మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డి.ఇ.ఇ. ఎం.శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఇంటికెళ్లే వారికి గుడ్ న్యూస్

**600 ప్రత్యేక రైళ్లు.. ఇప్పటికే 124 రైళ్లు ప్రారంభం**

**రద్దీని బట్టి మరిన్ని..: దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడి**



**సికింద్రాబాద్, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. తెలుగు రాష్ట్రాల ప్రజలు సొంతూళ్లకు పయనమవుతారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ జిల్లాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు దక్షిణ మధ్య రైల్వే భారీ ఏర్పాట్లు చేసింది. ఈసారి సంక్రాంతికి ఏకంగా 600 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ ప్రకటించారు. ఎక్కువ శాతం ప్రయాణికులు సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతారు. దీంతో రెగ్యులర్ రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ భారీగా ఉంటుంది. దీనిని తగ్గించేందుకు ఇప్పటికే 124 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నామని శ్రీధర్ తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి దశలవారీగా మిగిలిన ప్రత్యేక రైళ్లను కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కాకినాడ వంటి ప్రధాన మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

# గోపాలపురంలో వైసీపీకి షాక్

**50 మంది మూకుమ్మడి రాజీనామా**

**కాకినాడ, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.. గోపాలపురం మండలానికి చెందిన సుమారు 50 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఒకేసారి మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. గోపాలపురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎప్పటి నుంచో విభేదాలు నడుస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం, నియోజవర్గ ఇన్‌చార్జ్ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నారు. దీంతో ఆ ఇష్యూ కాస్తా చిలికిచిలికి గాలి వానగా మారింది. పార్టీ నాయకులు.. మండల స్థాయి నేతలను, గ్రామ స్థాయిలో ఉన్న నాయకులను పట్టించుకోవడంలేదని అలక వహించారు. ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో మాజీ శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, గోపాలపురం వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు వారా సంగీత, పంచాయతీ ఉప సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, గోపాలపురం గ్రామ సచివాలయ కన్వీనర్ ముద్దన మురళి, 50 మంది నాయకులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరంతా రానున్న రెండు రోజుల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీరంతా గోపాలపురం ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సమక్షంలో పార్టీలో చేరేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. కాగా పంచాయతీ ఎన్నికలు 2026 మార్చి తర్వాత జరగనున్న నేపథ్యంలో గోపాలపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇది భారీ షాక్ అని చెప్పవచ్చు.

# ముస్తాబు కార్యక్రమం శుభపరిణామం

**మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**అమరావతి, డిసెంబర్ 20 (సమయం న్యూస్):**

'ముస్తాబు' కార్యక్రమం రాష్ట్రమంతటా ఆచరణలోకి రావడం శుభపరిణామమని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉన్నతంగా తీర్చిదద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పర్యవేక్షణ ప్రధాన అజెండాగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. దీని అమలు.. సీఎం చంద్రబాబు ముందు చూపు, లోకేశ్ పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాల బాగుకు వినూత్న కార్యక్రమాలు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. రంగుల పిచ్చితో 'నాడు-నేడు' అంటూ వైకాపా హయాంలో జగన్ విద్యావ్యవస్థను సైతం దోపిడీ చేశారని మండిపడ్డారు. ఆయన ఇప్పటికైనా కళ్లు తెరిచి చూస్తే నిజమైన 'నాడు-నేడు' ఏంటో అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ , ప్రైవేటు, గురుకులాలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీల్లో ముస్తాబు కార్యక్రమం అమలవుతోందని మంత్రి వివరించారు.